వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

విలేకరులు కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రికకు దిగువ తెలిపిన ప్రాంతములలో విలేకరులు కావలెను.
గాజువాక, పాయకరావుపేట, కోటవురట్ల, నర్సీపట్నం, అడ్డురోడ్డు, తాళ్లపాలెం, ఎస్.కోట, కొత్తవలస, పెందుర్తి, ఆనందపురం, తగరపువలస, విజయనగరం, శ్రీకాకుళం రూరల్.
సంప్రదించండి : 9393949345, 7013765256

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 162 విశాఖపట్నం, 07 ఏప్రియల్ 2023 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## నగరంలో పూలే, జగ్జీవన్ విగ్రహాలు : అమర్నాథ్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** చంద్రబాబు నాయుడు ఉత్తరాంధ్ర ద్రోహి.14 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన ఆయన ఉత్తరాంధ్ర ప్రజలకు ఏం చేశాడు? తమ ప్రభుత్వ హయాంలో ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తూ ఉంటే వాటిని ఎక్కడికి అక్కడ అడ్డుకుంటున్నది చంద్రబాబు నాయుడు కాదా? ఉత్తరాంధ్ర ప్రాంతానికి చేయాల్సిన ద్రోహం అంతా చేసి ఇప్పుడు నీతి వాక్యాలు పలకడానికి ఇక్కడికి వచ్చిన చంద్రబాబు నాయుడు ఈ ప్రాంత ప్రజలను ఇంకెంతకాలం మభ్యపెడతాడు? అంటూ రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చంద్రబాబునాయుడు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సర్క్యూట్ హౌస్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, చాలాకాలంగా ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని పట్టించుకోని చంద్రబాబు నాయుడు ఎన్నికలు వస్తున్నాయి అని చెప్పి సదస్సుల పేరుతో ఈ ప్రాంత ప్రజలను మళ్లీ మభ్యపెట్టడానికి వచ్చాడని అన్నారు. విశాఖను పరిపాలన రాజధానిగా చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భావిస్తే దానికి అడ్డు తగిలాడు. ఇక్కడ స్టేట్ గెస్ట్ హౌస్ నిర్మించాలనుకుంటే కోర్టు కేసులు వేసి దానిని అడ్డుకునే ప్రయత్నం చేశాడు. ఈ విధంగా ఉత్తరాంధ్ర ప్రజలకు వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు నాయుడు వెన్న రాయడానికి వచ్చాడా? అని ఆయన ప్రశ్నించారు. తాజాగా చంద్రబాబు నాయుడు సామాజిక న్యాయం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని అన్నారు. విజయవాడ నడిబొడ్డున 140 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. బాబు జగ్జీవన్ రామ్, పూలే విగ్రహాలు కూడా తమ ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుందని మంత్రి అమర్నాథ్ స్పష్టం చేశారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలన్న ఆలోచన ఆయనకి ఎప్పుడైనా వచ్చిందా? అని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి వ్యక్తి సామాజిక న్యాయం గురించి మాకు నీతులు చెప్తారా? అని ఆయన ప్రశ్నించారు. దళితులుగా ఎవరైనా పుడతారా? అంటూ చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలను ఇప్పటికి ఎవరు మర్చిపోలేదని ఆయన ఎప్పటికీ దళిత ద్రోహిగా మిగిలిపోతాడని అమర్నాథ్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అణగారిన వర్గాలు, పేదల సంక్షేమానికి రెండు లక్షల కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేస్తున్న జగన్మోహన్ రెడ్డిని ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు తమ గుండెల్లో పెట్టుకున్నారని మంత్రి అమర్నాథ్ చెప్పారు.

చంద్రబాబు నాయుడు 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రానికి పలానాది చేశానని గర్వంగా చెప్పుకొనేది ఒకటేనా ఉందా? అని అమర్నాథ్ ప్రశ్నించారు. ఏమైనా అంటే హుదూద్ తుఫాన్ సమయంలో విశాఖ ప్రజలను తానే కాపాడాలని, తుఫాన్ ను తానే ఆపానని డబ్బా కొట్టుకునే చంద్రబాబు నాయుడుకి, తుఫాను మాటున విశాఖ కలెక్టరేట్ లోని రికార్డులన్నీ మాయం చేసిన ఘనత చంద్రబాబు నాయుడుది కాదా? అని ఆయన ప్రశ్నించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నాలుగు వేల కోట్ల రూపాయల విలువైన భూమిని చంద్రబాబు నాయుడు, అతని అనుచరులు స్వాహా చేసుకుంటే తమ ప్రభుత్వం వాటితో స్వాధీనం చేసుకుందని, దీనిపై ప్రశ్నిస్తే ఆ భూమిని తాము సమాజ సేవ కోసం తీసుకున్నామని చంద్రబాబు నాయుడు చెప్పడం హాస్యాస్పదమని ఆయన అన్నారు. అమరావతిలో ఎంత పెద్ద స్కామ్ జరిగిందో.. విశాఖలో కూడా చంద్రబాబు నాయుడు అదే స్థాయిలో అనేక కుంభకోణాలకు పాల్పడ్డారని అమర్నాథ్ ఆరోపించారు.

విశాఖలో జరిగిన పార్టీ సదస్సులో చంద్రబాబు నాయుడు దొంగల ముఠా అంతా కలిసి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయాన్ని వాళ్ళ వాపును చూసి బలుపు అనుకుంటున్నారని, కనీసం కుప్పం నియోజకవర్గంలో గెలిచే ధైర్యం చంద్రబాబుకు ఉందా? ఆయన

(మిగతా 2లో)

## పొత్తులపై సీఎం జగన్ కీలక వ్యాఖ్యలు



ఏపీలో రాజకీయ పొత్తులపై ముఖ్యమంత్రి కీలక వ్యాఖ్యలు చేసారు. తనకు పొత్తుల్లేవని..తాను పొత్తుల కోసం వెంపర్లాడనని సీఎం తేల్చి చెప్పారు. తనకు పొత్తులు అంటే ఉంటేది ప్రజలతోనే అని స్పష్టం చేసారు. చిలకలూరిపేటలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం ప్రారంభించిన ముఖ్యమంత్రి ప్రతిపక్షాల పైన ఫైర్ అయ్యారు. జిత్తులు..పొత్తులు..కుయుక్తులతో పొత్తులు పెట్టుకొని తోడేళ్ల అన్నీ ఒక్కటిగా తన మీద పోరాటనికి సిద్దం అవుతున్నాయని చెప్పారు. తనకు అంగ బలం..అర్దం బలం లేవన్నారు. తనకు ఉన్నది దేవుడి దయ...ప్రజల మద్దతు అని జగన్ స్పష్టం చేసారు.

చేసేదే చెబుతాను..చెప్పందే చేస్తాను: స్కాములు తప్ప స్కీములు తెలియని బాబులకు అధికారంలో ఉండగా దోచుకో పంచుకో తినుకో మాత్రమే అమలు చేసారని ముఖ్యమంత్రి జగన్ ఫైర్ అయ్యారు. వయసు పెరిగినా బుద్ది పెరిగినా.. సామాజిక అన్యాయం తప్ప న్యాయం తెలియని పరాన్న జీవులు ఇప్పుడు మీ బిడ్డను ఎదుర్కోలేక కుయుక్తులు పన్నుతారని మండిపడ్డారు.

మంచి చేయటంలో సాటి రాలేక.. మంచి చేసామని చెప్పుకొనే మంచి లేకఎత్తులు ,పొత్తులు, కుయుక్తులు రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. బీ బిడ్డ ఒక్కడు ఒక వైపు.. నవరత్నాలతో మీ బిడ్డ ఎదురుగా వస్తుంటే..మహిళల నుంచి వస్తున్న తోడును చూసి తట్టుకోలేక తోడేళ్ల అన్ని ఒక్కటవుతున్నాయని ముఖ్యమంత్రి ఫైర్ అయ్యారు. నాకు ఉన్నది...వాళ్లకు లేనిది ఒక్కటే: తనకు వాళ్ల లాగా అంగ-అర్దం బలం ఉండకపోవ చ్చన్నారు. కానీ, దేవుడి దయ, ప్రజల చల్లని ఆశీస్సులు తనకు ఉన్నాయని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. తాను పొత్తుల మీద ఆధార పడనని స్పష్టం చేసారు. తనకు కుయుక్తులు పన్నటం..అబద్దాలు చెప్పటం..మోసం చేయటం.. పన్నాగాలు తెలయవని పేర్కొ న్నారు. ఏదైనా చేసేదే చెబుతానని..చెప్పిందే చేస్తానని ముఖ్యమంత్రి స్పష్టం చేసారు.

ప్రతీ ఇంటికి ఈ 46నెలల పాలనలో 2.05 లక్షల కోట్ల రూపాయాల మేరకు ప్రతీ ఇంటికి లబ్ది జరిగేలా చూసామని వివరించారు. మీ ఇంట మంచి జరిగితే మీ బిడ్డకు మీరే సైనికులుగా నిలవాలని ముఖ్యమంత్రి కోరారు. ప్రతీ ఇంట జరిగిన మంచి గురించి చర్చ జరగాలన్నారు. మంచి జరిగిన వారంతా తనకు సైనికులు కావాలని ముఖ్యమంత్రి జగన్ కోరారు.

## పేదవారికి అందుబాటులో "ఫ్యామిలీ డాక్టర్ విధానం"



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అందరికీ మంచి ఆధునిక వైద్యం ఉచితంగా అందించేందుకు ఫ్యామిలీ డాక్టర్ విధానం ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున పేర్కొన్నారు. గురువారం ఉదయం ఆనందపురం మండలం , వేములవలస పంచాయతీ వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ లో ఫ్యామిలీ డాక్టర్ విధానం కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫామిలీ డాక్టర్ విధానంలో ప్రతి గ్రామపంచాయతీ వైఎస్సార్ హెల్త్ క్లినిక్ లో 14 రకాల రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారని అన్నారు. అదేవిధంగా 67 రకాల మందులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రతి ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి ఇద్దరు వైద్యులను అందించారని, ఒకరు ఆసుపత్రికి వచ్చే పేషెంట్స్ కి వైద్య సేవలు అందించగా, ఇతర వైద్యుడు 104 మొబైల్ మెడికల్ యూనిట్‌లో మ్యాప్ చేయబడిన గ్రామ ఆరోగ్య క్లినిక్ నకు రొటేషన్ ప్రాతిపదికన ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం నెలకు రెండుసార్లు సందర్శిస్తారని అన్నారు. ప్రతి గ్రామ

(మిగతా 2లో)

## పేదల ఆరోగ్యానికి ప్రభుత్వ అండ



**విజయనగరం:** రాష్ట్రంలో పేద ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఇం టివద్దకే వైద్య సేవలను అందించేందుకు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. మండ లంలోని ద్వారపూడి గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ సేవలను మంత్రి బొత్స సత్యనారాయణ గురువారం లాంచనంగా ప్రారంభిం చారు. దీనిలో భాగంగా 104 సంచార వైద్యశాలను ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి బొత్స మాట్లాడుతూ, ఫ్యామిలీ డాక్టర్ కార్య క్రమం రాష్ట్రంలో ఒక విప్లవాత్మక కార్యక్రమంగా అభివర్ణించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా, పేదల ఇంటివద్దకే వైద్య సేవలను అందించడం ఒక వినూత్న ప్రక్రియగా పేర్కొన్నారు. ప్రజల బాగోగులను పట్టించుకొనే ప్రభుత్వమే పదికాలాలు నిలిచి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. జిల్లా లోని 66 పిహెచ్‌సిల్లోనూ ఇద్దరు వైద్యులను నియమించామని, ఒక డాక్టర్ ఆసుపత్రిలో ఉంటే, మరో డాక్టర్ 104 వాహనంలో గ్రామాలకు వెళ్లి వైద్యం అందిస్తారని చెప్పారు. గొప్ప సదుద్దేశంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ సేవలను వినియోగించుకోవాలని

(మిగతా 2లో)

## స్థాయీ సంఘంలో అన్ని అంశాలు ఆమోదం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్థాయి సంఘంలో పొందుపరచిన అన్ని అంశాలు ఆమోదం పొందాయని నగర మేయర్, స్థాయి సంఘం అధ్యక్షులు గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. గురువారం జివిఎంసి ప్రధాన కార్యలయంలోని స్థాయి సంఘ సమావేశ మందిరంలో స్థాయి సంఘం అధ్యక్షులు, స్థాయి సంఘ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ స్థాయి సంఘంలో మొత్తం 57 అంశాలు పొందుపరచగా అన్ని అంశాలు సుదీర్ఘంగా చర్చించిన పిమ్మట అంశాలన్నీ సభ్యులు ఆమోదించారని తెలిపారు. సమావేశంలో రెవెన్యూ విభాగానికి సంబంధించిన ఆశీలు, కళ్యాణ మండపాలు, షాపు రూములు, మొదలైన వాటి ద్వారా దాదాపు రూ.197 కోట్లు రాబడికి సంబంధించిన అంశాలు ఆమోదించారని, ఇంజినీరింగ్ విభాగంలో

(మిగతా 2లో)

## బీజేపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గురువారం ఉదయం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి. బీజేపీ విశాఖపట్నం పార్లమెంట్ లిజిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పివిఎన్ మాధవ్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.విష్ణుకుమార్ రాజు ముఖ్య అతిధులుగా విచ్చేసారు.

ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పివిఎన్ మాధవ్ పార్టీ జెండాను ఎగురవేశారు. పివిఎన్ మాట్లాడుతూ మాట్లాడుతూ దేశ రాజకీయాలలో అవినీతిని తొలగించడానికే బిజెపి ఆవిర్భవించిందని అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు నుండి ఈనెల 20వ తేదీ వరకు అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావానికి దారితీసిన పరిస్థితులు దేశంలోని అన్ని వర్గాల అభ్యున్నతి కొరకు పార్టీ చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. సుహాసిని ఆనంద్, బీజేపీ అనకాపల్లి జిల్లా ఇంచార్జి ఎస్‌విఎస్ ప్రకాష్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ఆర్‌టిఐ సెల్ కన్వీనర్ వెంగమాంబ శ్రీనివాస బాబు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌విఎస్ దిలీప్ వర్మ, జె.దామోదర్ యాదవ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు చొక్కాకుల రాంబాబు, తాతపూడి ప్రదీప్ కుమార్, కె.సుబ్రహ్మణ్యం, బీజేపీ జిల్లా కార్యదర్శి చప్పిడి లీలావతి, బీజేపీ బీజేపీ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉమ్మిడి సుజాత రాజ్, బీజేపీ తూర్పు నియోజకవర్గ కన్వీనర్ ఎస్‌ఆర్‌ఎల్‌ఎన్ మురళి మోహన్ రాజు మరియు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

Sugar Free Fitearly | నడివయస్కులకు దివ్య శక్తి ఫిట్ ఎర్లీ | थकावट से सत्वर उपसमन फिट एर्ली
వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?
మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?
దిగులు చెందకండి.
"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.
సోయప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ఠ వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కరమైన ఫలితాలను ప్రకటించుకోబడిన ఉపాహారం



ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి
ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179
ఈ-మెయిల్: surampudi43@gmail.com
HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa, Street No 16, Amberpet, Hyderabad - 500013, Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

## అర్హత గల ఏఒక్క లబ్ధి దారులకు కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందలేదు అన్న మాట ఉండరాదు




**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మండలం పరిధిలో గల 20 సచివాలయం ల వెల్ఫేర్ & డిజిటల్ అసిస్టెంట్లు తో కలిసి ఎమ్మెల్యే అలజంగి జోగారావు వారి క్యాంప్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించి ఈనెల 13వ తేదీ నుంచి జగనన్నతో చెప్పుకుందాం కార్యక్రమంలో మన ప్రాంతం నుంచి ఎవరైనా తమకు సమస్య పరిష్కారం కాలేదు అని తెలిపితే వెంటనే వారి సమస్యపై స్పందించే సమాచారం మీ వద్ద సిద్ధంగా ఉండాలి అని అందుకు మీరంతా కూడా ప్రజలందరి యొక్క సమగ్ర సమాచారం మీ వద్ద సిద్ధంగా ఉండాలి అని తెలిపారు. అలానే అర్హులు అందరికీ అన్నీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు తప్పక అందేలా మీరంతా కృషి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు బలగ రేవతమ్మా, ప్రజా ప్రతినిధులు, ఎంపిడిఓ, సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

## రీ సర్వే పనులు పూర్తిచేయుటకు చర్యలు




**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** రీ సర్వే పనులు సకాలంలో పూర్తిచేయుటకు కావలసిన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె.ఎస్. జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే పనులు సకాలంలో పూర్తిచేయుటకు కావలసిన ఏర్పాట్లు చేయడం జరిగిందని, పనులు ప్రగతిని ప్రతిరోజు సమీక్షిస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె.ఎస్. జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో రీ సర్వే, జాతీయరహదారుల నిర్మాణానికి భూసేకరణ, విద్య, వ్యయసాయం, మత్స్యశాఖ, వై.ఎస్.ఆర్. చేయూత, జగనన్న పాలవెల్లువ, హౌసింగు, ఎన్.ఆర్.ఇ.జి.ఎస్., జగనన్న స్వచ్ఛ సంకల్పం, జగనన్న శాస్వత భూహక్కు తదితర పథకాల అమలును సమీక్షించారు. గృహ నిర్మాణాల లక్ష్యాలను పూర్తిచేసి, ప్రారంభోత్సవానికి సిద్ధంచేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంయుక్త కలెక్టర్ ఓ. ఆనంద్, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.ఆర్.కృష్ణాజి, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజనీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా పశు సంవర్ధక అధికారి ఏ. ఈశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# దేవరాపల్లి మండలం లో రూ.12 కోట్లు వ్యయంతో ఉపాధి పనులు



**దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉపాధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల సిబ్బందిని ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ఆదేశించారు. మండలంలో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తారువ ఎం.అలమండ ఆర్&బి రోడ్డు నుంచి అక్కునాయుడు కల్లాలకు రూ.4.70 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న మట్టి రోడ్డు పనులను పరిశీలించిన ఆయన పలు సూచనలు చేశారు. రైతుల పొలాలకు ఎటువంటి నష్టం జరగకుండా సర్వేయరు ఇచ్చిన కొలతలు ఆధారంగా మాత్రమే రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. దేవరపల్లి మండలం లో ఉపాధి హామీ పథకం కింద ఈ ఏడాది రూ. 12 కోట్ల వ్యయంతో జరుగుతున్న 220 పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారుల్ని ఉపముఖ్యమంత్రి ముత్యాల నాయుడు ఆదేశించారు. ఆయన వెంట వైసీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు అనురాధ, ఫీల్డ్ అసిస్టెంట్ రమణమ్మ, సచివాలయ ఇంజనీరింగ్ సిబ్బంది ఉన్నారు.

# ఉత్తరాంధ్రను అభివృద్ధి చేసింది మేమే



**విజయనగరం:** ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అభివృద్ధి చేసింది తమ ప్రభుత్వమేనని రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ స్పష్టం చేశారు. చంద్రబాబు నాయుడు తన ఐదేళ్ల పదవీకాలంలో ఉత్తరాంధ్ర కోసం ఏమి చేశారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక ఐస్ ఫ్యాక్టరీ జంక్షన్‌లో మున్సిపల్ కార్పొరేషన్ కొత్తగా ఏర్పాటు చేసి దండి సత్యాగ్రహ విగ్రహాలను మంత్రి బొత్స గురువారం ఆవిష్కరించారు. అభివృద్ధితోపాటు, ప్రజల్లో స్వాతంత్ర్య స్ఫూర్తిని నింపేందుకు ఈ విగ్రహాలు దోహదం చేస్తాయని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యుటీ ఛైర్‌పర్సన్లు కోలగట్ల శ్రావణి, ఇసరపు రేవతీదేవి, కమిషనర్ ఆర్.శ్రీరాముల నాయుడు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అనంతరం మంత్రి బొత్స మీడియాతో మాట్లాడుతూ, తమ ప్రభుత్వం విజయనగరం పట్టణాన్ని దశలవారీగా అభివృద్ధి చేయడానికి, సుందరీకరణకు కట్టుబడి ఉందన్నారు. దీనిలో భాగంగా నేటినుంచి వరుసగా వారం రోజులపాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం జరుగుతుందన్నారు. విశాఖలో జరిగిన ఉత్తరాంధ్ర సదస్సులో చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను మంత్రి బొత్స తీవ్రంగా ఖండించారు. ఇలాంటి వ్యాఖ్యలను ప్రజలు హర్షించబోరని స్పష్టం చేశారు. చంద్రబాబు తన హయంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం చేసిన ఒక్క కార్యక్రమాన్నైనా చెప్పగలరా ? అని ప్రశ్నించారు. రుషికొండపై ప్రభుత్వ కట్టడాల నిర్మాణమే జరుగుతోందని, ప్రయివేటు భవనాలు కావని ఆయన అన్నారు. విశాఖపట్నంలో ఐటి కంపెనీలు గానీ, ఫార్మాసిటీ గానీ వైఎస్ఆర్ హయాంలోనే వచ్చాయని మంత్రి స్పష్టం చేశారు. చంద్రబాబు తన ఇష్టానుసారం అవాకులూ, చవాకులూ మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. తన అనుకూల మీడియాతో తప్పుడు ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. బాబు తన హాయంలో పేదల ఆకలితో రాజకీయం చేశారని, జన్మభూమి కమిటీల పేరుతో దోచుకుతిన్నారని, రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఆరోపించారు.

పేద ప్రజలకు ముఖ్యమంత్రి నేరుగా నగదు బదిలీ చేయడాన్ని చంద్రబాబునాయుడు భరించేలేకపోతున్నారని బొత్స అన్నారు. ప్రజల గొనుగోలు శక్తి పెరిగినప్పుడే, రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. చంద్రబాబు పని అయిపోయిందని, ఓట్లు అడిగే అర్హత అతనికి లేదని మంత్రి అన్నారు. తమ ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలను అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. సుమారు 73 శాతం మంది వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉన్నారని, అందుకోసమే గిట్టుబాటు ధరను ముందుగానే ప్రకటించి రైతులకు న్యాయం చేస్తున్నామని అన్నారు. సామాన్యుడి చెంతకే వైద్యం అందించేందుకు ఫ్యామిలీ డాక్టర్ విధానానికి శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. విద్యారంగంలో మన రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. ఇప్పటికే ఎన్నో సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలకు మేలు చేకూర్చామని, వారిని మెప్పించి వచ్చే ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి వస్తామని మంత్రి బొత్స దీమా వ్యక్తం చేశారు.

డిప్యుటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ, ప్రజల్లో నాటి స్వాతంత్ర్య స్ఫూర్తిని నింపేందుకు దండి సత్యాగ్రహ విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్వాతంత్ర్య సమరానికి స్ఫూర్తిగా నిలిచిన ఉప్పు సత్యాగ్రం 1930 మార్చి 12 న సబర్మతి ఆశ్రమం వద్ద ప్రారంభమయ్యిందని, నాటి బ్రిటీష్ ప్రభుత్వం ఉప్పుపై వేసిన పన్నును దిక్కరిస్తూ ఏప్రెల్ 6న దండి వద్ద ఉప్పును తయారు చేశారని చెప్పారు. వేలమంది సత్యాగ్రహులతో గాంధీ మహాత్ముడు కలిసి చేసిన ఈ శాసనోల్లంఘన, స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచిందని పేర్కొన్నారు.

విలేకర్ల సమావేశంలో ఎంఎల్సీ ఇందుకూరి రఘురాజు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యుటీ ఛైర్‌పర్సన్లు కోలగట్ల శ్రావణి, ఇసరపు రేవతీదేవి, పార్టీనాయకులు ఆశపు వేణు తదితరులు పాల్గొన్నారు.

పంచాంగం

శుక్రవారం 07-04-2023
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం వసంత రుతువు
చైత్ర మాసం

తిథి : బ. పాడ్యమి ఉ. 10.10
నక్షత్రం : చిత్త ప. 01.29
వర్జ్యం : రా. 07.11 ల 08.49



సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607

## ఆస్తి, ఖాళీ స్థలాల పన్నుదారులకు శుభవార్త




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 2023-24 ఆర్థిక సంవత్సరానికి గానూ జివిఎంసి కి చెల్లించవలసిన ఆస్తి, ఖాళీ స్థలాల పన్నుల పై 5 శాతం రాయితీ ప్రభుత్వం కల్పించిందని ఈ అవకాశాన్ని పన్ను చెల్లింపు దారులు సద్వినియోగం చేసుకోవాలని జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. 2023-24 ఆర్థిక సంవత్సరం నకు గాను ఏప్రిల్ 30వ తేదీ లోపు ఆస్తి పన్నులకు, ఖాళీ స్థలాల పన్నుల చెల్లింపుదారులకు ప్రభుత్వం 5 శాతం రాయితీ కల్పించిందని తెలిపారు. పన్ను చెల్లింపుదారులు gvmc.gov.in లేదా cdma.ap.gov.in ఆన్లైన్ ద్వారా గాని, paytm ద్వారా గాని లేదా అన్ని జోనల్ కార్యాలయాలలో, జివిఎంసి ప్రధాన కార్యాలయంలో సౌకర్యం కేంద్రాల నందు ...నగదు/ డెబిట్, క్రెడిట్ కార్డుల ద్వారా చెల్లించవచ్చు అని అన్నారు. కావున ఈ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకొని నగరాభివృద్ధికి సహకరించవలెనని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## స్కోడా స్లావియా క్రాష్ సేఫ్టీలో పూర్తిగా 5 స్టార్స్ స్కోర్ చేసింది

**ముంబై, (విశాఖ సమాచారమ్):** ఇటీవల నిర్వహించిన గ్లోబల్ న్యూ కార్ అసెస్మెంట్ ప్రోగ్రామ్ (గ్లోబల్ NCAP) క్రాష్ టెస్టులలో స్లావియా సెడాన్ 5 స్టార్స్‌లో పూర్తి 5-స్టార్‌లను స్కోర్ చేయడంతో స్కోడా ఆటో ఇండియా భద్రత మరియు క్రాష్-విలువైన పరాక్రమం పెరుగుతూనే ఉంది. ఇది గ్లోబల్ NCAP ద్వారా ఇప్పటివరకు పరీక్షించబడిన అత్యంత సురక్షితమైన కారుగా స్లావియాను చేసింది, భారతదేశానికి సురక్షితమైన కార్ల కారణాన్ని మరింతగా పెంచింది మరియు స్కోడా ఆటో భారతదేశం యొక్క ఏకైక తయారీదారుగా క్రాష్-టెస్టెడ్ కార్లను కలిగి ఉంది, ఇది పెద్దలు మరియు పిల్లల కోసం 5-స్టార్‌లను కలిగి ఉంటుంది.

స్లావియా నిర్దేశించిన భద్రతా ప్రమాణాలపై వ్యాఖ్యానిస్తూ, మిస్టర్ పెట్ర్ సోల్క్, బ్రాండ్ డైరెక్టర్, స్కోడా ఆటో ఇండియా, ఇలా అన్నారు. "స్కోడాలో మా వ్యూహంలో భాగంగా, మా కస్టమర్ల భద్రత విషయంలో ఎలాంటి రాజీ లేదు. గ్లోబల్ NCAP సేఫ్టీ టెస్ట్‌లో మా రెండవ ఇండియా 2.0 కారు - స్లావియా 5-స్టార్ రేటింగ్‌ను పొందిందని పంచుకోవడానికి నేను సంతోషిస్తున్నాను. ఇది భద్రత, కుటుంబం, హ్యూమన్ టచ్ యొక్క మా బ్రాండ్ విలువలకు సరిగ్గా సరిపోతుంది. స్కోడా ఉత్పత్తులను కొనుగోలు చేయాలని నిర్ణయించుకున్న మా కస్టమర్‌లను మేము హృదయపూర్వకంగా అభినందిస్తున్నాము మరియు మేము వారికి మార్కెట్లో అత్యంత సురక్షితమైన కార్లను అందించగలుగుతున్నందుకు చాలా సంతోషిస్తున్నాము. భద్రతకు సంబంధించిన సమగ్ర విధానంతో, మేము 5-స్టార్ సురక్షిత కార్ల యొక్క పూర్తి-పరీక్షించిన శ్రేణిని కలిగి ఉన్నాము. ఇది మేము ఎల్లప్పుడూ మా కార్ల నాణ్యత, మన్నిక మరియు భద్రతపై ఎలా దృష్టి కేంద్రీకరిస్తాము అనేదానికి సంబంధించిన స్టాంప్. భద్రత అనేది మా వ్యూహంలో చాలా ప్రధానమైనది మరియు మేము ఈ ఫిలాసఫీతో కార్లను తయారు చేయడం కొనసాగిస్తాము."

## యు. దివ్యశ్రీ కి పీహెచ్‌డీ



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** నిపుణుల బృందం సిఫార్సు మేరకు శ్రీమతి యు. దివ్యశ్రీ గారి సిద్ధాంత వ్యాసం "ఎసింథసిస్ ఆఫ్ హెటిరోసైక్లిక్ కాంపౌండ్స్ బై యూజింగ్ సిలికా సల్ఫూరిక్ యాసిడ్ యాజ్ ఎకో-ఫ్రెండ్లీ కేటలిస్ట్ : నాఫ్తో ఫ్2, 1-ఎరి ఫ్యూరాన్, పైరాజోల్, 2-నైట్రో-3-ఆరిలిమిడాజో (1,2-ఎ) పైరిడిన్స్ అండ్ పెంటాసబ్స్టిట్యూటెడ్ పైర్రోల్ డెరివేటివ్స్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈమెకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు కెమిస్ట్రీ విభాగంలో లభించినది. శ్రీమతి యు. దివ్యశ్రీ తన సిద్ధాంత వ్యాసాన్ని కాకినాడలోని జెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) కెమిస్ట్రీ విభాగాధిపతి డా.ఎస్.సత్యవేణి మరియు మచిలీపట్నంలోని కృష్ణా యూనివర్శిటీ కెమిస్ట్రీ విభాగాధిపతి డా.డి.రామశేఖరరెడ్డి గార్ల ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

# (మొదటి పేజీ తరువాయిలు)

## నగరంలో పూలే, జగ్జీవన్ విగ్రహాలు : అమర్నాథ్

ప్రశ్నించారు? తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల దగ్గర నుంచి జమిలి ఎన్నికలు వస్తాయని ప్రచారం చేసిన చంద్రబాబు నాయుడు, తాజాగా తాజాగా ముందస్తు ఎన్నికల కోసం ముచ్చట పడుతున్నాడని, ఎన్నికల్లో ఓడిపోవడానికి ఆయన తహతహలాడుతున్నాడని అమర్నాథ్ ఎద్దేవా చేశారు. 175 సీట్లకు ఒంటరిగా పోటీ చేస్తామని చంద్రబాబు నాయుడుని చెప్పమని తాము పదే పదే అడుగుతున్నా ఎందుకు బదులివ్వడం లేదు? ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉండి, ఓట్లన్నీ తమ పార్టీకే పడతాయి అన్న ధైర్యం ఉంటే తాము అడిగిన ప్రశ్నకు బాబు సమాధానం చెప్పి ఉండేవాడని రాష్ట్రంలో ఆ పరిస్థితి లేదని తెలిసి చంద్రబాబునాయుడు 175 సీట్లకు ఒంటరిగా పోటీ చేస్తామని చెప్పలేకపోతున్నాడని అమర్నాథ్ విశ్లేషించారు. తమ ప్రభుత్వం ఐదేళ్లపాటు పూర్తిగా పాలిస్తుందని స్పష్టం చేశారు. పార్టీ 175 స్థానాలకు ఒంటరిగా పోటీ చేస్తుందని, ఆ సత్తా తెలుగుదేశం పార్టీకి ఉందా? అని అమర్నాథ్ మరోసారి ప్రశ్నించారు.

కులాలు, మతాలతో రాజకీయం చేసే చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో గెలుపు కోసం ఎన్ని కుట్రలనైనా పన్నుతాడని ఆయన అన్నారు. ముద్రగడని కొట్టిస్తాడు, వంగవీటిని చంపిస్తాడు.. తిరిగి కాపులతో పొత్తు పెట్టుకోవడానికి వెంపర్లాడుతుంటాడు. నీచమైన రాజకీయాలకు చంద్రబాబు నాయుడు కేరాఫ్ అడ్రస్ అనేది జగమెరిగిన సత్యం అని ఆయన అన్నారు. చంద్రబాబు నాయుడు చేసిన అవినీతి రాష్ట్ర ప్రజలకు పూర్తిగా అర్థమైందని అన్నారు. చంద్రబాబు నాయుడు తన దత్తపుత్రుడుని తాజాగా ఢిల్లీ పంపించాడని, బిజెపితో ఏదో విధంగా తగతెంపులు చేసుకుని వచ్చి తనతో చేయి కలపాలని బాబు ఆయనకు ఉపదేశించాడని అమర్నాథ్ అన్నారు. పవన్ కళ్యాణ్ చంద్రబాబు నాయుడు తోలుబొమ్మలాటలో తోలుబొమ్మ అని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో మద్యపాన నిషేధం గురించి విలేకరులు అడిగిన ప్రశ్నకు అమర్నాథ్ సమాధానం చెబుతూ జగన్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత 4500 బెల్ట్ షాపులను మూసి వేయించామని 15 వైన్ షాప్ లు మూయించామని, మద్యనిషేధంపై మాది మాట్లాడే అధికారం చంద్రబాబునాయుడు లేదని ఆయన స్పష్టం చేశారు.

## పేదల ఆరోగ్యానికి ప్రభుత్వ అండ

పేర్కొన్నారు. ఈనెల 13 నుంచి జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నారని, సంక్షేమ పథకాలు అందని లబ్దిదారులు నేరుగా ముఖ్యమంత్రికే ఫోన్ చేసి చెప్పుకోవచ్చని సూచించారు.

కలెక్టర్ ఎ.సూర్యకుమారి మాట్లాడుతూ, ప్రభుత్వం విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్యుల సేవలను ప్రజలు వినియోగించుకోవాలని, ఆర్ఎంపిల దగ్గరకు వెళ్లవద్దని సూచించారు. కొందరు ఆర్ఎంపిల దగ్గరకు వెళ్లి, రోగం ముదిరిపోయాక ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారని చెప్పారు. ప్రభుత్వం పోషకాహారాన్ని పంపిణీ చేస్తోందని, దానిని వినియోగించుకొని రక్తహీనత నుంచి బయటపడాలని కోరారు. రక్తం పెరగాలంటే చింతపండు వాడకాన్ని, జంక్ ఫుడ్స్‌ను తగ్గించాలని, చిరుధాన్యాల వాడకాన్ని పెంచాలని సూచించారు. ఆడపిల్లలను కూడా కనీసం డిగ్రీవరకు చదివించాలని కోరారు. యుక్తవయసు యువతీయువకులపై దృష్టిపెట్టి, వారి నడవడికను నిరంతరం గమనిస్తూ ఉండాలని సూచించారు.

ఈ సమావేశంలో డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ ఎస్‌వి రమణకుమారి, జెడ్‌పి సిఇఓ ఎం.అశోక్‌కుమార్, మండల ప్రత్యేకాధికారి అరుణకుమారి, ఎంపిపి మామిడి అప్పలనాయుడు, పిఏసిఎస్ అధ్యక్షులు కెల్ల త్రినాధ్, ఎంపిడిఓ గంటా వెంకటరావు, తాశీల్దార్ సిహెచ్ బంగార్రాజు, ఎంఈఓ రాజు, నడిపేన శ్రీనివాసరావు తదితర పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పేదవారికి అందుబాటులో "ఫ్యామిలీ డాక్టర్ విధానం"

కోరారు. సంక్షేమ కార్యక్రమాల అమలుపై ప్రజలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. తల్లితండ్రు లు కూడా అప్పుడప్పుడూ పాఠశాలలకు వెళ్లి మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేయాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా, అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.

డిప్యుటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ఫ్యామిలీ డాక్టర్ విధానానికి మన ముఖ్య మంత్రి శ్రీకారం చుట్టారని అన్నారు. ఇలాంటి గొప్ప విధానం దేశంలో ఎక్కడా లేదని చెప్పారు. దీనివల్ల ప్రజలకు ఆరోగ్య సేవలు అందడంతోపాటు, ఆరోగ్యంపట్ల అవగాహన పెంపొందించేందుకు దోహదపడతాయని చెప్పారు. ఇప్పటికే ఇంటింటికీ పింఛన్, రేషన్ పంపిణీ చేస్తున్నామని, తాజాగా ఇంటింటికీ వైద్య సేవలకు శ్రీకారం చుట్టామని అన్నారు. అవినీతి, లంచగొండితనం లేని ప్రభుత్వం తమదని

ఆరోగ్య క్లినిక్ లో జిల్లా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గల వైద్యులు మరియు నిపుణుల నుండి సంప్రదింపులు పొందడానికి వీడియో సౌకర్యంతో టెలి కన్సల్టేషన్ అందించబడుతుందని తెలిపారు. మంచానికి పరిమితమైన రోగులకు సైతం వారి గ్రామంలోనే వారు గడప వద్దనే అవసరమైన వైద్యం అందజేయాలన్న తపనతో ఫ్యామిలీ డాక్టర్ విధానానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చేశారని అన్నారు. వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ కు వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అవసరమైనట్లయితే ఆరోగ్యశ్రీ ద్వారా అనుసంధానం చేయబడిన ఆసుపత్రులకు ఇక్కడి నుంచే పంపడం జరుగుతుంది అని అన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు.

ఎమ్మెల్యే మొత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ నాడు - నేడు కార్యక్రమం ద్వారా ఆసుపత్రులు అభివృద్ధి చేయడం వలన సామాన్యులకు ఆధునిక వైద్యం అందుబాటులో కి వచ్చిందని అన్నారు. కరోనా సమయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రారంభించిన సచివాలయాలు , వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ఎంతో మంది రోగులకు వైద్యం అందించడం జరిగిందని అన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం దేశంలోనే ఉత్తమమైన కార్యక్రమమని పేర్కొన్నారు.

కాగా " ఫ్యామిలీ డాక్టర్ విధానం " కార్యక్రమాన్ని రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి పల్నాడు జిల్లా, చిలకలూరిపేట మండలం, లింగంగుంట్ల గ్రామంలో లాంచనంగా ప్రారంభించగా, జిల్లా లో జిల్లా కలెక్టర్ డా ఎ మల్లికార్జున , ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు తో కలిసి ఆనందపురం మండలం , వేములవలస గ్రామంలో ప్రారంభించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో డీఎం%డ%హెచో పి జగదీశ్వరరావు , స్థానిక మాజీ సర్పంచ్ కోరాడ అప్పలస్వామి నాయుడు, డాక్టర్లు , వైద్య ఆరోగ్య సిబ్బంది , స్టాఫ్ నర్సులు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## స్థాయీ సంఘంలో అన్ని అంశాలు ఆమోదం

పార్కులు, తాగునీరు ఆధునీకరణకు రూ.1.26 కోట్లు, జి-20 సదస్సుకు ప్రైవేటు కార్మికులను నియమించుటకు రూ.28.33 కోట్లు, ఆంధ్రా యూనివర్సిటీ లో చెట్లు మార్పునకు, నూతన మొక్కలు ఏర్పాటుకు సుమారు రూ.39.67 కోట్లు, స్వచ్ఛ సర్వేక్షణ్ లో భాగంగా ప్రజా మరుగుదొడ్ల నిర్మాణం, ఆధునీకరణకు రూ. 26.25 లక్షలు, సంబంధించిన అంశాలకు సభ్యులు ఆమోదించారని మేయర్ తెలిపారు.

# రిజిస్ట్రార్‌ను అభినందించిన ప్రిన్సిపాల్స్, ఆచార్యులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా నియమితులైన ఆచార్య వి.కృష్ణ మోహన్‌ను ఆచార్యులు అభినందించారు. ప్రిన్సిపాల్స్ ఆచార్య జి.శశిభూషణ రావు, ఆచార్య టి.శోభశ్రీ, ఆచార్య ఏ.కె.ఎం పవార్, ఆచార్య ఇ.ఎన్ ధనుంజయ రావులు అభినందించారు. గురువారం రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆచార్య కృష్ణమోహన్‌ను కలసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలయజేశారు.

# దేశంలో కొత్తగా 10 అణు రియాక్టర్ల ఏర్పాటు



దేశంలో అణుశక్తి వినియోగం విస్తరణ దిశగా కేంద్రం చర్యలు తీసుకుంటోంది. ఐదు రాష్ట్రాల్లో కొత్తగా 10 అణు రియాక్టర్ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

అత్యధికంగా రాజస్థాన్ లోని మహి బన్ స్వారా అణు విద్యుత్ ప్లాంట్ లో 4 అణు రియాక్టర్లను ఏర్పాటు చేయనున్నారు. యూపీలోని గోరఖ్ పూర్, కర్ణాటకలోని కైగా, మధ్యప్రదేశ్ లోని చుట్కా అణు విద్యుత్ ప్లాంట్లలో రెండేసి చొప్పున కొత్త అణు రియాక్టర్లు ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు కేంద్ర అణు ఇంధన శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ పార్లమెంటులో వెల్లడించారు.

ప్రభుత్వ రంగ సంస్థలో ఎన్పీసీఐఎల్ జాయింట్ వెంచర్లు, న్యూక్లియర్ పవర్ ప్రాజెక్టుల ఏర్పాటు కోసం కేంద్రం 2015లో అణు ఇంధన చట్టాన్ని సవరించినట్టు వివరించారు.

# పద్మభూషణ్ పురస్కారం నా బాధ్యతను పెంచింది: చినజీయర్ స్వామి



ప్రముఖ ఆధ్యాత్మిక గురువు త్రిదండి చినజీయర్ స్వామిని ప్రతిష్ఠాత్మక పద్మభూషణ్ పురస్కారం వరించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు. వికాస తరంగిణి, జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ద్వారా ఆయన చేస్తున్న సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం ఈ పురస్కారం అందజేసింది. కార్యక్రమం అనంతరం చినజీయర్ స్వామి మాట్లాడుతూ.. వికాస తరంగిణి, జీయర్ ట్రస్టు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న వాలంటీర్లకు లభించిన సత్కారమే ఈ అవార్డు అని తెలిపారు. ఈ పురస్కారంతో తన బాధ్యత మరింత పెరిగిందని వ్యాఖ్యానించారు.

ఎవరు ఏ మతాన్ని, ఏ ధర్మాన్ని ఆచరించినా సరే సామాజిక సేవ విషయంలో అంతా కలిసి పనిచేయాలనే లక్ష్యంతో 'స్వీయ ఆరాధన, సర్వ ఆదరణ' నినాదం తీసుకొచ్చామని చినజీయర్ స్వామి తెలిపారు. స్వధర్మాన్ని ఆచరిస్తూ, ఇతర ధర్మాలను ఆదరిస్తూ కుల, మత, ప్రాంత, లింగ భేదాలు లేకుండా సేవ చేయాలన్నదే తమ ఉద్దేశమని చెప్పారు. ప్రజల అవసరాలను గుర్తించి, స్పందించి, సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు వివరించారు. వికాస తరంగిణి ద్వారా గర్భాశయ క్యాన్సర్ బాధితుల కోసం సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, బెంగాల్, నేపాల్‌లో సుమారు 20 లక్షల మంది మహిళలకు క్యాన్సర్ పరీక్షలు నిర్వహించి, 6-7 లక్షల మందికి చికిత్స అందించినట్లు తెలిపారు.

మనిషి అత్యాశే ప్రకృతి వైపరీత్యాలకు కారణమని చినజీయర్ స్వామి చెప్పారు. ఒక జంతువు మరో జంతువును అవసరానికే చంపుతుందని, మనిషి మాత్రం అత్యాశతో ప్రకృతిని ధ్వంసం చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. మానవ సేవయే మాధవ సేవ అనే మాటను "సర్వ ప్రాణి సేవయే మాధవ సేవ" గా మార్చుకోవాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. 'గుడికి, గుండెకు మాత్రమే భగవంతుడు పరిమితం కాదు, ఆయన సర్వాంతర్యామి. ప్రపంచం మొత్తం ఆయన శరీరమే. ఎక్కడ ఏ ఉపద్రవం వచ్చినా భగవంతుడి శరీరానికి హాని కలిగినట్లుగా భావించి, సేవ చేయాలి' అని పిలుపునిచ్చారు.

# జగన్ ప్రభుత్వం మద్యం దోపిడీ 41వేల కోట్లు - బుద్ద నాగ జగదీష్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** 2019 వైసిపి ఎన్నికల మేనిఫెస్టో లో కాపురాల్లో మద్యం చిచ్చు పెడుతుందని, మానవ సంబంధాలు ధ్వంసం అవుచున్నాయని, అందుకే అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు దశల్లో మధ్యాన్ని నిషేధిస్తామని, మద్యాన్ని ఫైవ్ స్టార్ హెూటల్ కి మాత్రమే పరిమితం చేస్తామని చెప్పిన జగన్ రెడ్డి మద్యాన్ని ప్రధాన ఆదాయంగా చేసుకొని 41 వేల కోట్లు పేదల రక్తాన్ని పిండి దోచుకున్నారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు వైసిపి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఈరోజు ఉదయం పార్లమెంట్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన సమావేశంలో నాగ జగదీష్ మాట్లాడుతూ జగన్ రెడ్డి అధికారంలోకి రాగానే, నేషనల్, ఇంటర్నేషనల్, మద్యం బ్రాండ్లు రద్దుచేసి, తన బినామీలు, వైసిపి నేతలకు చెందిన డిస్టలరీలలో తయారైన నాసిరకం మద్యం విక్రయించి వేల కోట్లు దండుకుంటున్నారని,మద్యం షాపుల్లోడిజిటల్ పేమెంట్స్ కి అనుమతి ఇవ్వకుండా నగదు లావాదేవీల్లో గోల్ మాల్ చేస్తూ ప్రభుత్వ ఖజానాకు వెళ్ళవలసిన ఆదాయం 28 వేల కోట్లు తాడేపల్లి ప్యాలెస్ కి మళ్ళిస్తున్నారని, దీనికి తోడు మద్యం డిస్టలరీల్ల కమీషన్ల రూపంలో మరో 13,500 కోట్లు మొత్తం వెరసి 41,500 కోట్లు అధికార దుర్వినియోగం చేస్తూ తాడేపల్లి ప్యాలెస్ కి చేరుతుందని నాగ జగదీష్ అన్నారు. జగన్ రెడ్డి పాలనలో జూన్ 1వ తేదీ 2019 నుంచి మార్చి 2023 వరకు 94,240 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగినట్లు ప్రభుత్వ లెక్కల్లో చూపారని, కానీ వాస్తవంగా 1,22,000 కోట్లు విలువైన కలిగిన మద్యాన్ని అమ్మారని సూట్ కేస్ కంపెనీలు పెట్టిన మాదిరిగానే దొంగ లెక్కల వ్రాసి దోచు కుంటున్నారని నాగ జగదీష్ మండిపడ్డారు. దశలవారీగా మద్యం నిషేధిస్తానని మాటతప్పం, మడమ తిప్పమని, విశ్వసనీయతకు నేనే మారుపేరు అని చెప్పి,చెప్పేవి శ్రీరంగనీతులు దూరేది దొమ్మర గుడిసెలు అని చందంగా ఉందని నాగ జగదీష్ ఎద్దేవా చేశారు. మద్యంపై వచ్చే ఆదాయాన్ని15 సంవత్సరాలకు తాకట్టు పెట్టి ఇప్పటికే 33 వేల కోట్లు అప్పులు తెచ్చి బ్యాంకులకు మందుబాబులను కుదువ పెట్టిన ఘనత భారతదేశంలో జగన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. మందుబాబులకు మద్యం రేట్లు మూడు రేట్లు పెంచి అక్క చెల్లెలికిచ్చే పెన్షన్లు అమ్మబడి నుండి రెండు రెట్లు లాక్కుంటున్నాడని వారి జీవితాన్ని దుర్భరం చేస్తున్నారని ఇటువంటి ముఖ్యమంత్రి ని దేశంలో ఎక్కడా చూడలేదని, రాష్ట్రంలో మద్యం,సార, గంజాయి, హెరాయిన్, కొక్కెన్, వంటి భయంకర మత్తు పదార్థాల మాఫియా రాష్ట్రంలో విచ్చలవిడిగా చెలరేగిపోతూ ఆంధ్రప్రదేశ్ దేశంలోనే మొదటి స్థానంలో ఉందని,2019-2021 వరకు మూడేళ్ల మహిళలపై నేరాలకు సంబంధించి 52,587 కేసులు నమోదయ్యాయని,3,372 అత్యాచారాలు జరిగాయని పార్లమెంటు సాక్షిగా కేంద్రం ఇటీవల తెలిపిందని, తాడేపల్లి సీఎం ఇంటికి సమీపంలోనే గంజాయి మత్తులో ఒక ఉన్మాది అంధ బాలికపై అఘాయిత్యానికి పాల్పడి హత్య చేసిన వైసిపి ప్రభుత్వం కళ్లు తెరిచి చూడలేదని, బీహార్లో మద్యపాన నియంత్రణ చేసిన మరుసటి సంవత్సరములో గణాంకాలు పరిశీలిస్తే మహిళలపై అత్యాచారాలు రోడ్డు ప్రమాదాలు హత్యలు దోపిడీలు గత ఏడాది కంటే 16% తగ్గాయని కేంద్రం తెలిపిందని, వచ్చే ఎన్నికల్లో మధ్య నిషేధం చేసి ఓటు అడిగే దమ్ము జగన్ రెడ్డికి ఉందా అని నాగ జగదీష్ సవాలు విసిరారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు ధనాల విష్ణు చౌదరి పార్లమెంట్ బీసీ సెల్ అధికారి ప్రతినిధి కర్రి మల్లేశ్వర తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు జగన్ మోహన్ రెడ్డిపై నమ్మకం లేదు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రజలేవరు కుడా జగన్ మోహన్ రెడ్డిని నమ్మడం లేదని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. మంత్రి గుడివాడ అమర్నాథ్ విద్యార్థులపై కక్షకట్టారని, అందుకే వారిపై దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. ఏం అభివృద్ధి చేశారని ప్రజలు జగన్ మోహన్ రెడ్డిని నమ్మాలని ఆయన ప్రశ్నించారు. జగన్ మోహన్ రెడ్డికి వైకాపా ఎమ్మెల్యేలపై నమ్మకంలేదని అందుకే జగనే మా నమ్మకం అనీ ప్రచారం చేయమంటుతున్నారు అని ఎద్దేవా చేశారు. ఈ రోజు అనకాపల్లి పట్టణం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పానిపూరి బండ్లు ప్రారంభిస్తున్న మంత్రి అమర్నాథ్‌ను చూసి విద్యార్థులందరూ ప్రశ్నిస్తున్నారని అందుకే వారిపై మంత్రి అమర్నాథ్ దాడులు చేయిస్తున్నారని అన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికలతో జగన్ మోహన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని ఆరోపించారు. చేసినా అభివృద్ధి ఏమిటో వైకాపా ఎమ్మెల్యేలను, మంత్రులను ప్రజలు నిలదియ్యాలని అన్నారు. కొంతమంది పోలిసులు వైకాపా కార్యకర్తలు లాగా పనిచేస్తు న్నారని ఆరోపించారు. పోలిసులు విద్యాలయంలో దూరి విద్యార్థులపై దాడులు చేయడం చాలాదారుణం అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర, అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడు బిఎస్ ఎం.కె జోగి నాయుడు, 83వ వార్డు ఇంఛార్జి బొద్దపు ప్రసాద్, అర్బన్ జిల్లా కార్యదర్శి పోలారపు త్రినాథ్, రాష్ట్ర ఎస్‌సి సెల్ ప్రధాన కార్యదర్శి సబ్బవరపు గణేష్,పార్టీ నాయకులు దాడి జగన్, ఆకుల నానాజీ, మనసాల నానాజీ, వేగి కృష్ణా, భాను చంద్ర అఖిల్, కర్రి మహా లక్ష్మీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా నేత పోలారపు త్రినాథ్ కు సత్కారం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి పట్టణం, గవరపాలెంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో ఇటివల ఉత్తరాంధ్ర జిల్లాలలోనే మొదటి స్థానంలో నిలిచినక్లస్టర్ ఇంచార్జి, అర్బన్ జిల్లా కార్యదర్శి పోలారపు త్రినాధ్ను టీడీపీ నాయకులు ఘనంగా సన్మానించారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విశేష కృషి చేశారని అన్నారు. విశాఖలో జరిగిన టీడీపీ జోన్-1 సమావేశంలో కూడా త్రినాధ్ ను టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అభినందించారు .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర పాల్గొని త్రినాధ్ ను అభినందించారు. కష్టపడే వారికి పార్టీలో ఎప్పుడు గుర్తింపు లభిస్తుందని అన్నారు. ప్రతిఒక్కరు త్రినాధ్ ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడు బొద్దేడజోగి నాయుడు, 83వ డివిజన్ ఇంచార్జ్, బొద్దపు ప్రసాద్, రాష్ట్ర %ాజ% సెల్ ప్రధాన కార్యదర్శి సబ్బవరపు గణేష్, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి దాడి జగన్, పి ఎన్ టి యు సినియోజవర్గ అధ్యక్షులు ఆకుల నానాజీ, నియోజవర్గ మీడియా కో-ఆర్డినేటర్ భానుచందర్ (అఖి), టిఎన్టిఎఫ్ నియోజవర్గ అధ్యక్షులు పిట్ల హరీష్, 82వ డివిజన్ నాయకులు ఖాదర్, గైపూరి నాయుడు, 81వ డివిజన్ నాయకులు వేగి కృష్ణా, కర్రి మహాలక్ష్మీ నాయుడు, మనసాల నానాజీ, తదితరులు పాల్గొన్నారు.

# 180. వా.వా. వంగూరి విశేషమ్-వందేళ్ళ మా మామిడి చెట్టు కోత కాపు

మిత్రులారా,

ఇప్పుడే మా రెండో చెల్లెలు పూర్ణ పంపిన కాకినాడలో మా బంగిన పల్లి మామిడి చెట్టు ఫొటో చూసి ఆనందంతో పొంగి పోతూ ఆ ఫొటో...దానికి సంబంధించిన పూర్వాపరాలు మీతో పంచుకుంటూన్నాను. ఇవి ఇది వరలో కూడా వ్రాసినా.. ఇలాంటి విశేషాలు ఎన్ని సార్లు తల్చుకున్నా అదో తుత్తి కదా!.

102 ఏళ్ళ క్రిందట..ఇంకా స్పష్టంగా చెప్పాలంటే... ఫిబ్రవరి 2, 1921 నాడు మా తాత గారు తన స్వార్జితంతో మొదటి ఆస్తిగా కాకినాడలో అప్పుడు రామారావు పేట అని పిలవబడే ప్రాంతంలో (పిఠాపురం రాజా వారి పేరిట) ఒక్కొక్కటీ 1800 గజాలు ఉండే పక్క పక్కనే ఉండే రెండు ఇళ్ళ స్థలాలు వెరసి 3600 గజాల స్థలం కొమ్మిరెడ్డి సూర్యనారాయణ నాయుడు గారి దగ్గర నుంచి ఏకంగా సుమారు 'రెండు వేల రూపాయలకి' కొన్నారు. అప్పటి నుంచి ఇప్పటి దాకా ఆ స్థలం మా కుటుంబం అధీనంలోనే ఉంది. కాకినాడ మొత్తం మీద అలా వంద సంవత్సరాల పాటు ఒకే కుటుంబం అధీనంలో ఉన్న అతి కొద్ది గృహాలలో మాది ఒకటి అని నేను అప్పుడప్పుడు గర్వంగా చెప్పుకుంటూ ఉంటాను. కాకినాడ, గాంధీ నగరం లో మొట్టమొదటి రెండు ఇళ్ళలో మాది ఒకటి. రెండోది మా ఇంటికి ఎదురుగా ఉండే గిడ్డీ గారి సందులో శంబల వారి ఇల్లు...మిగతా అంతా చెట్లూ, చేమలూ. ఇది అప్పటి మాట.

మా తాత గారు ఆ స్థలం కొన్నాక అక్కడ ఒక పెద్ద మేడ కట్టుకోడానికి ప్రణాళిక వేసుకుంటూ ఉండగా 1923 లో 38 వ జాతీయ కాంగ్రెస్ మహా సభలు జరిగాయి. ఆ మహా సభల ప్రాగణం ఇప్పుడు ఉన్న గాంధీ పార్క్ అయితే అక్కడికి వంద గజాల దూరం లో ఉన్న మా ఇంటి స్థలం అంతా పెద్ద పందిళ్ళు వేసి ఆ కాంగ్రెస్ సభలకి భోజన శాలగా మార్చారు. ఆ వేదిక మీద నుంచి మహాత్మా గాంధీ గారు డిశంబర్ 24, 1923 నాడు ప్రసంగించారు. అందుకే ఆ మహా సభల తరవాత ఆ పేట పేరు గాంధీ నగరం గా మార్చారు. ఆ కాంగ్రెస్ సభలలోనే జవాహర్లాల్ నెహ్రూ 35 సంవత్సరాల యువకుడు మొదటి సారిగా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా ఎన్నిక అయ్యాడు. అప్పటి కాంగ్రెస్ అధ్యక్షుడు అయిన మహమ్మద్ ఆలీ పేరే ఇప్పటికీ మా రోడ్డు పేరు. అతిశయోక్తి అయినా ఇప్పటి మా ఇంటి ప్రాంగణం అప్పటి భోజన ప్రాంగణం కాబట్టి గాంధీ గారు, నెహ్రూ గారు మా "ఇంటి" కి భోజనానికి వచ్చారు అని నేను చెప్పుకోవడం నాకు సరదా.

ఆ కాంగ్రెస్ మహా సభల హడావుడి అంతా అయ్యాక మా తాత గారు మేడ కట్టడం ఆలస్యం అవుతోంది అనుకుని 1925 లో స్థలానికి ఆగ్నేయం మూల ఐదు గదులతో తాత్కాలికంగా ఒక పెంకుటిల్లు కట్టి, గృహ ప్రవేశం చేసారు. అది ఏ ముహూర్తాన చేసారో కానీ ఆ ఇల్లే మా మూడు తరాలకీ సొంత ఇల్లు అయిపోయింది. అంత పెద్ద స్థలంలో పెద్ద మేడ కట్టుకుందామనుకున్న మా తాత గారి ఆశ నెరవేర లేదు. నాకు పదిహేనేళ్ళు వచ్చే దాకా కూడా పకడ్బందీగా కొండ రాళ్లతో వేసిన ఆ మేడ పునాదులు స్థలం మధ్యలో ఉండేవి.

1925 లో మా తాత గారూ, బామ్మ గారూ ఆ పెంకుటింట్లో గృహ ప్రవేశం చేసిన కొన్ని రోజులలో ఒక 'విచిత్రం' జరిగింది. ఒక మండు వేసవి నాటి మధ్యాహ్నం ఒక ముసలాయన లోపలి వచ్చి "అమ్మా, దాహంగా ఉంది. కాస్త మంచి నీళ్ళు ఇప్పించండి" అని అడిగాడు. మా బామ్మ గారు ఆయన్ని చూడగానే "అయ్యో పాపం ఈయన భోజనం కూడా చెయ్య లేదేమో" అని అడిగి అరిటాకు వేసి కడుపు నిండా భోజనం పెట్టారు. ఆయన సంతృప్తిగా భోజనం చేసి, కాస్సేపు విశ్రమించి లేచి వెళ్తూ తన చేతి సంచీ లోంచి ఒక్క టంటే ఒక్క మామిడి పండు తీసి "అమ్మా, ఈ పండు తిని, ఆ టెంక ఎక్క డైనా పాతండి. అది చెట్టుగా ఎదిగి, దాని పళ్ళు మీ మనవలు, ముని మనవలూ కూడా తింటారు" అని మనసారా ఆశీర్వదించి, ఆ మామిడి పండు ఆవిడ చేతిలో పెట్టి మాయమై పోయారు. అంతే ఆయన మళ్ళీ ఎప్పుడూ కనపడ లేదు...ట.

మా తాత గారు, బామ్మ గార్లలో ఆ పండు ఎవరు తిన్నారో లేక అప్పటికి చిన్న పిల్లలయిన మా నాన్న గారు, మేనత్తలలో ఎవరు ఆ పండు ముక్కలు ఉప్పు, కారం వేసుకుని తినేసి ఆ టెంక ఇంటి ముందు విసిరేసారో, పాతారో తెలియదు కానీ. అ బంగిన పల్లి మామిడి టెంక వేళ్ళూనుకుని, చెట్టుగా ఎదిగి ఇప్పటికీ గత 98 సంవత్సరాలగా అద్భుతమైన పళ్ళు కాస్తూ, వంద మంది పైగా ఉన్న మా బృహత్ కుటుంబం అస్తిత్వానికి ఒక ప్రతీకగా నిలుస్తోంది. కాలక్రమేణా మా ఆస్తులకి వాటాలు వేసుకున్నామేమో కానీ సుమారు వందేళ్ళ ఆ మామిడి చెట్టు మాత్రం మా బృహత్ కుటుంబంలో అందరిదీనూ.

ఆ మామిడి చెట్టు కిందే నా ఇరవై ఏళ్ల చిన్న తనం అంతా గడిచింది. నాదే ఏమిటి, మా అన్నదమ్ములు, అప్ప చెల్లెళ్లు, మా ఇంట్లో ఉండి చదువుకున్న నాలుగు తరాల బంధువులు అందరికీ ఆ మామిడి చెట్టే ఆయువు పట్టు. కేరమ్స్, చెస్, పేకాట ఏ ఆట, ఆడుకున్నా ఆ చెట్టు నీడనే. రాత్రి టీ తాగుతూ గుడి దీపాల వెలుగులో పరీక్షలకి చదువుకున్నా ఆ చెట్టు కిందే! అది చిన్న చిన్న పిందెలు వేసి ఆ మాత్రం బరువుకే కిందకి వాలగానే కుర్చీ పీట వేసుకుని పెన్నుతో ఆ పిందెల మీద మా పేర్లు రాసేసుకుని , అవి పెద్దయ్యే దాకా రోజూ, కొలుచుకుంటూ అంటే ఆరాధించడమే కాదు, ఎవరి పిందె ఎంత పెరిగిందీ అని సైజు కూడా కొలుచుకుంటూ, మొత్తం వేసవి శలవులకి మరే వ్యాపకాలు పెట్టుకోకుండా ఉన్నా అదంతా ఆ చెట్టు మహిమే! ఆ చెట్టు కొమ్మలోంచి తెల్లవారు ఘాము నుంచీ మధ్యాహ్నం దాకా ఎడతెరిపి లేకుండా వినపడే కోకిలారావానికి మేము తిరిగి "కోయ్, కుహూ" అని అరవ గానే ఆ కోకిల రెచ్చి పోయి యింకా గట్టిగా సమాధానంగా చెప్పడం, "ఏమిట్రా ఈ వెధవ కాకి గోల" అని మా పెద్ద వాళ్ళు కోప్పడడం ఎంత హాయిగా ఉండేదో!. ఆ చెట్టు కిందే నా మొట్ట మొదటి ఇంగ్లీషు నవల (పెర్రీ మేసన్) చదివాను. చేతికందిన ప్రతీ వార, దిన పత్రికలూ పెద్ద వాళ్ళు కోప్పడుతున్నా డిటెక్టివ్ నవలలూ అక్కడే చదివాను. ఒక్క మాటలో చెప్పాలంటే నేను సాహిత్యంలో సేద తీరింది ఆ మామిడి చెట్టు నీడ లోనే! మా ఇంటికి చుట్టాలు వచ్చినప్పుడు వాళ్ళకి మడత మంచాలూ, నవారు మంచాలూ వేసింది ఆ చెట్టు కిందనే. మా ఇంట్లో జరిగిన పెళ్ళిళ్ళతో సహా అన్నీ శుభకార్యాలూ ఆ చెట్టు నీడన వేసిన పందిళ్ళ లోనే.

1977 లో వచ్చిన దీవి సీమ పెను తుఫానులో నిట్ట నిలువుగా గంభీరంగా ఉండే మా మామిడి చెట్టు దయ తలిచి మా ఇంటి మీద పడి కూల్చి పారెయ్యకుండా, జాగ్రత్తగా మరొక పక్కకి వాలి మా మీద యింకా ప్రేమ కురిపిస్తూనే ఉంది. కమ్మటి బంగిన పల్లి కాపు కాస్తూనే ఉంది. నాలుగో తరం కోకిల ఇంకా కూస్తూనే ఉంది. ఈ తరం రామ చిలకలు, ఉడతలు చిలక్కొట్లు కొడుతూనే ఉన్నాయి. ఇప్పుడు కూడా నేను కాకినాడ వెళ్ళినప్పుడల్లా కంటికి కనపడని ఆ కోకిలారావం రోజుకి ఐదారు గంటలు వింటూనే ఉంటాను.

కాలక్రమేణా మా పెంకుటిల్లు బాగా పాత పడిపోయాక మనసు దిటవు చేసుకుని, నేల కూల్చి చదును చేసేశాం. మా ఇల్లు పడగొట్టడానికి వారం ముందు 'స్మశానానికి' తరలించడానికి వారం ముందు తీసిన ఫొటో ఇందుతో జత పరుస్తున్నాను. ఆ ముందు నుల్చుని ఆ ఇంటికి 'ఆఖరి చూపులు' చూడడానికి వచ్చిన వాడు తన పదో ఏట మా ఇంట్లో పని వాడి గా ప్రవేశించి, అరవై ఏళ్ళకి పైగా మాతోనే ఉండి, మమ్మల్ని ఎత్తుకుని మోసిన 'సూన్నారాయణ'. అతని ఎడం పక్కన ఉన్న రెండు కిటికీల గది మా ఇంట్లో శాశ్వతంగా ఉన్న "పురిటి గది". ఆ గదిలోనే నేను పుట్టాను. అలాగే గంగమ్మ అనే పని మనిషి, రాజమ్మ గారు అనే వంటావిడా కూడా కేవలం మా ఇంట్లో మాత్రమే 30-40 ఏళ్ళు పని చేసి మా బాగోగులు చూసుకున్నారు.

మొక్కై వంగక పోయినా, తుఫాను ధాటికి మానై వంగిపోయిన మా మామిడి చెట్టు ఇంకా గంభీరంగానే ఉంది. అలనాటి ఆ ఫోటో తో పాటు ఆ చెట్టు నీడనే లక్ష వత్తుల నోము చేసుకున్నప్పుడు మా అమ్మ, బాబయ్య గారూ, సూన్నారాయణా, మా పురోహితుడు మైలవరపు శ్రీరామమూర్తి గారూ ఉన్న ఫొటో, అప్పుడెప్పుడో మా మామిడి చెట్టు దగ్గర మా ఇంటి ముందు మా పెద్దన్నయ్య, వదిన తీయించుకున్న ఫొటో, చిన్నప్పుడు మా అక్కా, చెల్లెళ్ళూ అందరం ఆ చెట్టు కింద బల్లలు వేసుకుని టిఫినీలు తింటున్న ఫొటో, 1988 లో మేము మా పెద్దమ్మాయి అపూర్వని ఆరేళ్ల వయసు లో కాకినాడ తీసుకెళ్లినప్పుడు మా చిన్న వదిన ఎత్తుకుని ఆ చెట్టు కింద ఆడిస్తున్న ఫొటోలు కూడా జతపరిచాను...మీ కోసం.

2012 లో అనుకుంటాను, మా తమ్ముడు అమెరికా నుంచి వెళ్ళినప్పుడు మా మామిడి చెట్టు చుట్టూ కందకం తవ్వించి సిమెంట్ చపటా కట్టించి, నీటి సరఫరా ఏర్పాట్లు చేసి శుభ్రం చేయించాడు. ఆ ఫొటో...అంతెందుకు....ఈ నాటి నా ఆప్త మిత్రుడు ఆరు నెలల క్రితం ఇండియా వెళ్ళినప్పుడు కాకినాడలో మా ఇంటికి వెళ్ళి మా మామిడి చెట్టు తో తీయించుకున్న ఫొటో కూడా జత పరిచాను. అది చాలు సుమారు వందేళ్ళ మా మామిడి చెట్టుతో ఎంత మందికి అనుబంధమో తెలియడానికి... అలాగే పక్కనే మా సుబ్బన్నయ్య పూల మొక్కల ఫొటో కూడా జతపపరిచాను....

ఇక ఈ ఏటి కాపుకి ఫొటో తీసి పంపిన మా చెల్లెలు అన్నపూర్ణకి ధన్యవాదాలతో ...... ప్రేమతో.

# నాలుగు కోట్ల ప్రజల గుండెల్లో చంద్రబాబు ఎప్పటికీ ఉండరు : విడదల రజిని



చంద్రబాబు.. నలుగురు ఎమ్మెల్యేలను కొనొచ్చేమో నాలుగు టీవీలు.. పత్రికలు ఉండొచ్చేమో నాలుగు పార్టీలతో పొత్తు ఉండొచ్చేమో. కానీ నాలుగు కోట్ల ప్రజల గుండెల్లో మీరు ఎప్పటికీ ఉండరని ఏపీ ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ స్థానం జగనన్నదని హాట్ కామెంట్స్ చేశారు. చంద్రబాబు ఎమ్మెల్యేలను కొనుగోలు చేయొచ్చేమోగానీ జగన్ కోసం ప్రాణమిచ్చే వారిని కొనుగోలు చేయలేరని అన్నారు. దుష్టచతుష్టయం ఎన్ని పన్నాగాలు పన్నినా.. భూమి చీలినా.. నింగి కుంగినా.. అన్యాయానికి ఓటమి తప్పదని హాట్ కామెంట్స్ చేశారు. టీడీపీకి ఓటమి తప్పదని తెలిపారు. జగనన్న గెలుపు తథ్యమని చెప్పారు.

ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం పూర్తిస్థాయి ప్రారంభం కార్యక్రమంలో భాగంగా.. పల్నాడు జిల్లా చిలుకలూరిపేట లింగంగుంట్ల వద్ద జరిగిన బహిరంగ సభలో విడదల రజని ప్రసంగించారు. సాధారణ బీసీ మహిళ అయిన తనకి ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం ఇచ్చారని సీఎం జగన్ కు కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా తనను మంత్రిని చేశారని తెలిపారు.

చిలుకలూరిపేటలో అంతా జగనన్న అని పిలిస్తే.. ఎక్కడో ఉన్న చంద్రబాబు ఉలిక్కి పడాలన్నారు. తన రాజకీయ జీవితం తన పదవులు రాజకీయ భవిష్యత్తు మీరు పెట్టిన భిక్షేనంటూ సీఎం జగన్ను ఉద్దేశిస్తూ.. భావోద్వేగంతో రజిని కంటతడి పెట్టారు.

సీఎం జగన్ ఆశయాలే లక్ష్యంగా ముందుకు సాగుతానని రజిని తెలిపారు. భారత దేశ ఆత్మ గ్రామ సీమల్లోనే ఉందని గాంధీజీ ఏనాడో చెప్పారని గుర్తు చేశారు. అలాగే ఇప్పుడు పల్లె సీమలే దేశానికి పట్టుగొమ్మలని మన సీఎం జగన్ బలంగా నమ్మారన్నారు. అందుకే వలంటీర్ వ్యవస్థ తెచ్చారని ఆ వ్యవస్థ ఆత్మబంధువుల్లాగా పని చేస్తోందని కొనియాడారు.

మహానగరాల్లో ధనవంతులు వినే ఫ్యామిలీ డాక్టర్ అనే మాటను.. గ్రామాల్లో ఉండే పేదల కోసం సీఎం జగన్ ప్రవేశపెట్టారని తెలిపారు. ఫ్యామిలీ డాక్టర్ పథకం వినూత్నం విలక్షణం అని చెప్పారు. ఇది జగన్ మానసపుత్రిక అని వెల్లడించారు.

ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్తో వైద్య సేవలు ఉచితమని రజని వివరించారు. గ్రామాల్లో పేదల ఇంటి వద్దకే వైద్య సేవలు అందించడమే లక్ష్యమన్నారు. అలాగే గ్రామాల్లో కూడా వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్ సేవలు కొనసాగనున్నాయని ఆమె తెలిపారు.

అయితే.. 40 ఇయర్స్ అని చెప్పుకునే చంద్రబాబు మాత్రం ఏనాడూ ప్రజారోగ్యం గురించి ఆలోచించలేదని పైగా ఆరోగ్య రంగాన్ని అమ్మకానికి పెట్టారని మంత్రి రజిని నిప్పులు చెరిగారు. పైగా దోమలపై దండయాత్ర ఈగలపై కత్తి యుద్ధమంటూ కాలక్షేపం చేశారని ఎద్దేవా చేశారు. పేదవాడి ఆరోగ్యం కోసం ఏనాడూ మంచి ఆలోచించలేదని కేవలం మోసం చేయడమే పనిగా పెట్టుకున్నారని చంద్రబాబుపై ఆమె మండిపడ్డారు.

వెలుగు కావాలంటే సూర్యుడు కావాలి.. ఊపిరి కావాలంటే వాయుదేవుడు కావాలి.. పంట పండాలంటే వరుణ దేవుడు కావాలి.. అలాగే ఆంధ్రప్రదేశ్ ఆనందంగా ఉండాలంటే జగనన్నే కావాలి.. మళ్లీ మళ్లీ జగనన్నే రావాలి అని విడదల రజిని పేర్కొన్నారు. ఏపీ ప్రస్తుతం మా నమ్మకం నువ్వే జగనన్న జగనన్నే మా భవిష్యత్తు అంటోందన్నారు.

# సామాన్యుడి చెంతకు వైద్యం - ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** సామాన్యుడికి చెంతకు వైద్య సేవలు అందించి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించుట కొరకు గ్రామస్థాయిలో ఆరోగ్య సేవలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం ప్రారంభించినట్లు ఉప ముఖ్యమంత్రి మరియు గిరిజన సంక్షేమశాఖమంత్రి పీడిక రాజన్నదొర తెలిపారు.పేదవాడి ప్రాణం కాపాడటమే ప్రభుత్వ ధ్యేయంగా పెట్టుకోవడం జరిగిందని ఆయన అన్నారు. పేదలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆరోగ్య శ్రీ లో 3,250 వ్యాధులను చేర్చడం జరిగిందని ఆయన చెప్పారు. గిరిజనులు దూర ప్రాంతాలకు వెళ్లి వైద్యం పొందలేని పరిస్థితుల్లో ఫ్యామిలీ డాక్టరు విధానం అత్యంత ఉపయోగకరం అన్నారు. రాష్ట్రంలో 17 వైద్య కళాశాలలు మంజూరు చేయడం జరిగిందని, పార్వతీపురం మన్యం జిల్లాలో పార్వతీపురం, సీతంపేట లలో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు నిర్మాణం జరుగుతుందని ఆయన వివరించారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం లింగంగుంట్ల గ్రామంలో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గురువారం ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం జిల్లాలో పాచిపెంట మండలం మోసూరు గ్రామంలో ఉప ముఖ్యమంత్రి మరియు గిరిజన సంక్షేమ శాఖమంత్రి పీడిక రాజన్నదొర జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ గత సంవత్సరం అక్టోబర్, 21నఈ కార్యక్రమాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన కార్యక్రమాన్ని ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించడం జరిగిందన్నారు. రక్తపోటు, మధుమెహం రోగులకు చికిత్స, మందులు అందించబడతాయని, శస్త్రచికిత్స చేయించుకున్న పేషంట్స్ ను ఇంటివద్దనే కలిసి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి వైద్యుడు నెలకు రెండుసార్లు షెడ్యూల్ ప్రకారం అదే గ్రామానికి సందర్శించేలా 6-7 గ్రామ సచివాలయాలతో మ్యాప్ చేయబడిందని, ప్రతి వైద్యాధికారికి మొబైల్ ఫోన్ అందించబడుతుందని, ఇది అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు వైద్యుడిని పిలవడానికి వీలుగా ప్రజలకు అందించబడుతుందని, ఇది డాక్టర్ మరియు ప్రజల మధ్య మంచి సంబంధాలు ఏర్పడుతుందని, ప్రజలకు వైద్యసేవలు ఎల్లవేళలా అందుబాటులో ఉండేలా తోడ్పడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం విజయవంతంగా పనిచేయుటకు ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కి ఇద్దరు వైద్యులను అందించారని, ఒకరు ఆసుపత్రికి వచ్చే పేషెంట్స్ కి వైద్య సేవలు అందించగా, ఇతర వైద్యుడు 104 మొబైల్ మెడికల్ యూనిట్లో మ్యాప్ చేయబడిన గ్రామ ఆరోగ్య క్లినిక్ నకు రొటేషన్ ప్రతిపదికన ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం నెలకు రెండుసార్లు సందర్శిస్తారని, ఒక్కో వైద్యుడు గరిష్టంగా 67 గ్రామాలకు మ్యాప్ చేయబడి, ప్రతి నెలా అదే గ్రామ ఆరోగ్య కేంద్రాలను సందర్శిస్తారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా 67రకాల మందులు, 14 రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు అందించడం జరుగుతుందని, ప్రతి గ్రామ ఆరోగ్య క్లినిక్ లలో జిల్లా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గల వైద్యులు మరియు నిపుణుల నుండి సంప్రదింపులు పొందడానికి వీడియో సౌకర్యంతో టెలి కన్సల్టేషన్ అందించబడుతుందని తెలిపారు. ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆరోగ్య కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ మాట్లాడుతూ ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ జిల్లాలో అక్టోబరు 21వ తేదీన ప్రయోగాత్మకంగా ప్రారంభించడం జరిగిందని, ఈరోజు నుండి పూర్తి స్థాయిలో సేవలు అందుబాటులోనికి వస్తాయని తెలిపారు. పార్వతీపురం జిల్లాలో పదహేను 104 వాహనాలతో దాదాపు 195 గ్రామ ఆరోగ్య క్లినిక్ లను కవర్ చేస్తూ ప్రారంభించిన ఈ సేవలను 19 వాహనాలతో 440 పైగా గ్రామ ఆరోగ్య కేంద్రాలకు విస్తరించబడం జరిగిందని తెలిపారు. మిలిగిన 104 వాహనాలు నెలలో 26 రోజుల పాటు తిరుగుతూ మారుమూల ప్రాంతాలకు ఆరోగ్య సేవలందించనున్నాయన్నారు. కుటుంబ వైద్యుడు, అతని బృందం గ్రామంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు వైద్య సేవలు అందిస్తారన్నారు. కుటుంబ వైద్యుడు సాధారణ ఓపి, గర్భిణీ స్త్రీలకు ప్రసవానంతర సంరక్షణ, తల్లులు, నవజాత శిశువులకు ప్రసవానంతర కేసు, పిల్లలు, రక్తహీనత పర్యవేక్షణ, కదల లేని రోగులకు ఇంటి వద్ద పరిశీలన, గ్రామ పరిశుభ్రతను గ్రామ కార్యదర్శితో సమన్వయంతో పర్యవేక్షిస్తారని, తద్వారా గ్రామంలో పరిశుభ్రత, వ్యాదులు ప్రభలకుండా చూస్తారని తెలిపారు. జిల్లాలో మార్చి 2023 నాటికి 101806 మంది ప్రజలు తమ సొంత గ్రామాల్లో కుటుంబ వైద్యుల కార్యక్రమంలో సేవలను పొందారని, ప్రసవానికి పూర్వం 7010 మంది, ప్రసవానంతరం 3858 మంది, మధుమేహం 4916 మంది,రక్తపోటు 9625 మంది, కేన్సర్ 33,635 మందికి సేవలను అందించినట్లు తెలిపారు. అత్యవసర సేవల్లో 108 అంబులెన్స్లు 17 వాహనాలు సేవలందిస్తున్నాయని జిల్లా కలెక్టరు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి. జగన్నాథ రావు, ప్రోగ్రాం అధికారి డా.వినోద్, స్థానిక వైద్య అధికారి, మండల తహశీల్దారు, ఇతర అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు, లను పర్యవేక్షణ చేసి ఆరోగ్య పరంగా చర్యలు చేపట్టాలి



**పార్వతీపురం/కొమరాడ, (విశాఖ సమాచారమ్):** నేటి నుండి పూర్తి స్థాయిలో అమలు లోకి వచ్చిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు కంబవలస లో నిర్వహించిన ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం ను ఆయన సందర్శించి వైద్యాధికారి, సిబ్బంది రోగులకు చేపట్టిన ఆరోగ్య తనిఖీలను,రక్త పరీక్షలను పరిశీలించారు. దీర్ఘకాలిక రోగుల, గర్భిణీ ల ఆరోగ్య పర్యవేక్షణ కార్డులను ఆయన పరిశీలించి అందుతున్న వైద్య సేవలపై అక్కడ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం అక్టోబర్ 21 నుండి ట్రయల్ రన్ గా ప్రవేశ పెట్టిన ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం నేటి నుండి పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తుందని తెలియ జేస్తూ, ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా అందుతున్న సేవలు , ప్రయోజనాలు గురించి అక్కడ ప్రజలకు వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా పలు రకాల వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స ఇవ్వడం ద్వారా వ్యాధి తీవ్రత కాకుండా అరికట్టడానికి దోహద పడుతుందని, కదలలేని స్థితి లో ఉన్న రోగులకు ఇంటి వద్దనే వైద్యం అందిస్తారని, అంగన్వాడీ కేంద్రాలు పాఠశాలలను సందర్శించి పిల్లలకు, విద్యార్థులకు ఆరోగ్య పర్యవేక్షణ చేయడం తద్వారా రక్త హీనత , పోషకాహార లోపం ఉన్న వారిని త్వరగా గుర్తించి వాటిని నివారించ వచ్చని, ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స పొందిన వారు కోలుకునే వరకు రోజుకి 225 రూ. లను ఈ పథకం ద్వారా అందజేస్తున్నారని మరియు వారి ఆరోగ్య పర్యవేక్షణ చేస్తున్నారని, టెలి మెడిసిన్ సర్వీసు ల ద్వారా స్పెషలిస్టు డాక్టర్ల వైద్యం అందిస్తున్నారని మొదలగు ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని సందర్శించిన వైస్ ఎమ్ పి పి నంగిరెడ్డి. శరత్ బాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మరింత చేరువుగా వైద్య సేవలను అందజేయుటకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ను ప్రజలందరూ పూర్తిగా వినియోగించుకొని ఆరోగ్యంగా ఉండాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సిహెచ్. అరుణ్ కుమార్, సర్పంచ్ అంబటి. వెంకటలక్ష్మి గారు, పిహెచ్ఎన్ విజయ కుమారి, వైద్య సిబ్బంది వాణి,శారద, 104 సిబ్బంది, ఆశా కార్యకర్తలు,అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు

# నిర్ణీత కాలవ్యవధిలోపల ఇళ్లె నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలి




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** నేడు టిడ్కో చైర్మన్ .జమ్మాన ప్రసన్న కుమార్ అధికారిక పర్యటనలో భాగంగా సత్యనారాయణపురంలో నిర్మాణములో ఉన్నటువంటి 2744 గృహ సముదాయాలలో నిర్మాణ పనులను టిడ్కో ఇంజనీరింగ్ మరియు కాంట్రాక్టింగ్ ఏజెన్సీ సిబ్బందితో కలిసి పరిశీలించడం జరిగింది.

తదుపరి టిడ్కో ఇళ్లకు సంబంధించి (హౌసింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్) యొక్క పనుల పురోగతిని సంభందిత ఇంజనీరింగ్ అధికారులు మరియు కాంట్రాక్టింగ్ ఏజెన్సీ సిబ్బందితో కలిసి పర్యటించి తదుపరి వారితో సంయుక్తంగా చర్చించడంతో పాటుగా ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్ణీతకాలవ్యవధిలోపల ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేసేందుకు సమిష్టిగా కృషి చేయాలని అధికారులకు మరియు ఏజెన్సీ సిబ్బందికి తెలియజేయటం జరిగింది. ఇంకనూ పూర్తి చేయవలసిన గృహ సముదాయాలను వీలైనంత త్వరగా పూర్తి చేసి ఈ ఏప్రియల్ మూడవ వారం నాటికి లబ్ధిదారులకు అందించే దిశగా కార్యాచరణ చేపట్టాలని కాంట్రాక్టింగ్ ఏజెన్సీ వారికి అధికారులకు ఆదేశించడం జరిగింది

ఇప్పటికే రాష్టంలో గత మూడు నెలల్లో విజయనగరం ఉమ్మడి తూర్పు గోదావరి ఉమ్మడి వెస్ట్ గోదావరి ఉమ్మడి నెల్లూరు ఉమ్మడి కర్నూల్ జిల్లాలో ఇప్పటికే ఏభై వేలు గృహాలు అందించడం జరిగింది తదుపరి ఈ ఏప్రియల్ నుండి జూన్ 2023 వరకు ప్రభుత్వం నిర్దేశించిన విధముగా ఒక లక్షా యాభై వేల ఇళ్లను లబ్ధిదారులకు అందించే కార్యక్రమములో భాగముగా చేయవలసిన హౌసింగ్ మురుగు నీటి శుద్ధి (ఎస్ టి పి ) ఇన్ఫ్రాస్ట్రక్చర్ ( రోడ్లు మంచినీటి డ్రైనేజీ ఎలక్ట్రికల్ ) అన్ని పనులు పూర్తి చేసి అన్ని సదుపాయాలతో ఇళ్లను లబ్ధిదారులుకు అందించాలని అధికారులుకు ఆదేశించడమైనది. అదే విధముగా లబ్ధిదారులకు రుణాల మంజూరు కల్పించే విషయములో జి వి ఎం సి అధికారులు మరియు టిడ్కో అధికారులు కలిసి సమన్వయముతో పనిచేయాలని సూచించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో టిడ్కో సూపరెంటెన్డింగ్ ఇంజనీర్ శ్రీ.డి.శ్రీ.నరసింహ మూర్తి గారు, జోనల్ కమీషనర్ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ.సుధాకర్, డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీరు ఉమా మహేశ్వరి, జి వి ఎం సి యూ సి డి అధికారులు వారి సహెూద్యోగులు సి.ఎల్.టి.సి సభ్యులు మరియు కాంట్రాక్టింగ్ ఏజెన్సీ మరియు వారి సిబ్బంది లబ్ధిదారులు పాల్గొన్నారు.


Flu Alert H3N2 ఇన్ఫ్లూయెంజా



♦ కోవిడ్-19లాగా ఉంటుంది.
♦ ప్రస్తుతం ఇండియాలో ఎక్కువగా ఉంది.
ఇన్ఫ్లూయంజా-ఎ సబ్టైప్ H3N2

లక్షణాలు
♦ గొంతునొప్పి
♦ జ్వరం 3-5 రోజులు
♦ దగ్గు 3 వారాలు
♦ ఆయాసం (కొద్దిమందిలో)
♦ చలి, వాంతులు, ముక్కుకారడం, తుమ్ములు



తీసుకోవాల్సిన జాగ్రత్తలు చేయవలసినవి :
♦ హ్యాండ్వాష్
♦ ఫేస్మాస్క్
♦ గుంపులకు దూరంగా ఉండాలి.
♦ తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు చేయి అడ్డం పెట్టుకోవాలి
♦ ఎక్కువ నీరు తాగాలి.
♦ జ్వరం, ఒళ్ళు నొప్పులు ఉంటే పారాసెటమాల్ ట్యాబ్లెట్లు వేసుకోవాలి.



చేయకూడనివి
♦ షేక్హ్యాండ్ ఇవ్వరాదు.
♦ పబ్లిక్లో ఉమ్మివేయరాదు.
♦ యాంటిబయాటిక్స్ & మెడిసిన్ డాక్టర్ని సంప్రదించిన తర్వాత తీసుకోవాలి.

జాగ్రత్తలు తీసుకుందాం... ఆరోగ్యంగా ఉందాం...

జనవిజ్ఞాన వేదిక (ఆం.ప్ర) - ప్రొద్దుటూరు
ఫోన్స్:9705432038, 7000164898, 8885834586

# కరోనా కల్లోలం - భారీగా పెరిగిన కేసులు



దేశ వ్యాప్తంగా కరోనా మరోసారి వేగంగా వ్యాపిస్తోంది. గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా కొత్తగా 5,335కరోనా కేసులు నమోదయ్యాయి. 13 మంది కరోనా కారణంగా మరణించినట్లు నిర్ధారించారు. రోజు రోజుకు పెరుగుతున్న కేసులతో కేంద్రం అప్రమత్తమైంది. కేసుల సంఖ్య ఎక్కువగా ఉన్న ఆరు రాష్ట్రాలను కేంద్రం అలర్ట్ చేసింది. మహారాష్ట్రలో కేసులు వేగంగా వ్యాపిస్తున్నాయి. ఇప్పటికే కేంద్ర ఆరోగ్య శాఖ రాష్ట్రాలకు కీలక సూచనలు జారీ చేసింది. యాక్టివ్ కేసుల సంఖ్య పెరుగుతుండటంతో ముందస్తు చర్యలు ప్రారంభిస్తున్నారు.

దేశంలో కరోనా కేసులు మరోసారి ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా నమోదైన 5,335 కేసులతో మొత్తం కరోనా కేసుల సంఖ్య 4,47,39,054 కు చేరింది. యా క్టివ్ కరోనా కేసుల సంఖ్య 25,587 కు చేరింది. కరోనా పాజిటివిటి రేటు 94. 87 శాతంగా ఉంది.ఇక దేశంలో 13 మంది చనిపోయారు. దీంతో మృతుల సంఖ్య 5,30,929 కి చేరింది.గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 2826 మంది కరోనా నుంచి కోలు కున్నారు.

ఇక దేశ వ్యా ప్తంగా అ రికవరీ ల సంఖ్య 4,41,82,538 కు చేరింది. ఇప్పటి వరకు దేశ వ్యాప్తంగా 2,20,66,18,366 మందికి కరోనా వ్యాక్సిన్లు చేసింది కేంద్ర ఆరోగ్య శాఖ. ఇక గడిచిన 24 గంటల్లో 1,60,742 మందికి కరోనా పరీక్షలు వేసింది ఆరోగ్య శాఖ.తాజాగా కేంద్ర ఆరోగ్య శాఖ విడుదల చేసిన హెల్త్ బులిటెన్ ప్రకారం.. గడిచిన 24 గంటల్లో దేశంలో 5335 కొత్త కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి.

తాజాగా నమోదైన మరణాల్లో కర్ణాటక, మహారాష్ట్ర నుంచి ఇద్దరు చొప్పున, అదే విధంగా కేరళ, పంజాబ్, కేరళలో మరణాలు నమోదయ్యాయి. మహారాష్ట్ర, కేరళలో మరోసారి కేసుల సంఖ్య భారీగా నమోదు అవుతోంది. గతంలోనూ మహారాష్ట్రలో కేసుల సంఖ్య పెరగటం..క్రమేణా దేశ వ్యాప్తంగా కేసులు వ్యాప్తి చెందాయి. కేంద్రం అన్ని రాష్ట్రాల అరోగ్య శాఖ కార్యదర్శులతో ఇప్పటికే సమీక్ష నిర్వహించింది.

మాక్ డ్రిక్ ను నిర్ణయించింది. తమిళనాడు ఆస్పత్రుల్లో మాస్కు తప్పని సరి చేసారు. అదే విధంగా మహారాష్ట్ర - కేరళ లోనూ పరీక్షలు పెంచాలని కేంద్రం సూచించింది. ఇటు తెలుగు రాష్ట్రాల్లో ఎటువంటి ఆందోళన అవసరం లేదని అధికారులు చెబుతున్నారు.

# వారణాసి రైలును పార్వతీపురంలో ఆపండి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** విశాఖ నుండి వారణాసికి నడిపే వేసవి ప్రత్యేక రైలు బండిని పార్వతీపురంలో ఆపాలని జనసేన పార్టీ నాయకులు కోరారు. గురువారం ఆ పార్టీ నాయకులు వంగల దాలి నాయుడు, రాజాన రాంబాబు, బంటు శిరీస్, జిల్లా కన్స్యూమర్స్ ఫారం పాసింజర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వారణాసి శ్రీహరి తదితరులు పార్వతీపురం రైల్వే స్టేషన్ మాస్టర్ మజ్జి రామకృష్ణను కలిసి కొత్తగా విశాఖపట్నం నుండి వారణాసికి నడిపే సమ్మర్ స్పెషల్ వీక్లీ ట్రైన్ గురించి చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖపట్నం నుండి వారణాసికి కొత్తగా వీక్లీ సమ్మర్ స్పెషల్ ట్రైన్ ను నడిపేందుకు రైల్వే శాఖ నిర్ణయం తీసుకోవడం సంతోష దాయకమన్నారు. అయితే దీని స్టాపు పార్వతీపురంలో లేక పోవడం బాధాకరమన్నారు. ఈ ట్రైను పార్వతీపురం మన్యం జిల్లా ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కాబట్టి పార్వతీపురంలో ఈ ట్రైన్ ఆపేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ రైల్వే స్టేషన్ మాస్టర్ ద్వారా రైల్వే డివిజనల్ మేనేజర్ కు జనసేన పార్టీ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ట్రైన్ షెడ్యూల్ సంబంధించి తమకున్న సమాచారం మేరకు విశాఖపట్నం, రాయగడ, రాయపూర్ తదితర స్టాపులు మాత్రమే వారణాసికి ఉన్నాయన్నారు. జిల్లా కేంద్రమైన పార్వతీపురంలో స్టాపు లేదన్న విషయాన్ని తెలుసుకున్న ప్రజలు ఆవేదనకు గురవుతున్నారన్నారు. రైల్వే శాఖకు తగినంత ఆదాయాన్ని సమకూరుస్తున్న పార్వతీపురాన్ని విస్మరించడం సరికాదన్నారు. తక్షణమే విశాఖ వారణాసి సమ్మర్ స్పెషల్ ట్రైన్ పార్వతీపురంలో ఆగేలా చర్యలు తీసుకోవాలని స్టేషన్ మాస్టర్ మజ్జి రామకృష్ణను కోరారు. ఈ విషయమై స్టేషన్ మాస్టర్ మాట్లాడుతూ వినతిపత్రాన్ని ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు.

# పరీక్ష కేంద్రాలను పరిశీలించిన రెక్టార్ ఆచార్య సమత

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల పరిధిలో జరుగుతున్న సెమిష్టర్ పరీక్ష కేంద్రాలను రెక్టార్ ఆచార్య కె.సమత గురువారం పరిశీలించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం భౌతిక శాస్త్ర విభాగంలో జరుగుతున్న సెమిష్టర్ పరీక్షల నిర్వహణ విధానం ప్రత్యక్షంగా పరిశీలించారు.



# ఉమెన్ డ్రాప్ ఎట్ హోమ్ సేవలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కాకినాడ జిల్లా ఎస్పీ ఎం. రవీంద్రనాథ్ బాబు, ఐపీఎస్.,, కాకినాడ చుట్టుపక్కల ప్రాంతాల్లో మహిళలు రాత్రిపూట ప్రయాణ సౌకర్యాలు లేక మహిళలు పడుతున్న ఇబ్బందులను గమనించి, వినూత్నమైన ఆలోచనతో మహిళలకు ప్రతి రోజు రాత్రి 9 గం.ల నుండి ఉదయం 5 గం.ల మధ్య, 'వుమెన్ డ్రాప్ ఎట్ హెూం' అనే సేవలను కాకినాడ పట్టణం నందు ప్రారంభించడం జరిగింది.

ఇప్పటివరకు అనేకమంది మహిళలు ఈ ఉమెన్ డ్రాప్ ఎట్ హెూమ్ సేవలను వినియోగించుకోవడం జరిగింది.

ఈ సేవలో రాత్రి 9 గంటల తర్వాత మహిళలు ఒంటరిగా దూర ప్రాంతాల నుంచి కాకినాడకు వచ్చి లేదా వారి గమ్యస్థానం చేరడానికి రవాణా సౌకర్యం లేకపోతే, పోలీస్ కంట్రోల్ రూమ్ 100/112 కు ఫోన్ చేసిన యెడల ఉమెన్ డ్రాప్ ఎట్ హెూం వాహనము మహిళా కానిస్టేబుల్ తో వచ్చి, ఆ మహిళలను గమ్యస్థానాలకు చేర్చడం జరుగుతూ ఉన్నది.

గత రాత్రి (ది.05.04.2023 తేదీ బుధవారం) కుమారి రెడ్డి చాందిని అనే యువతి అనారోగ్యం కారణంగా వాకలపూడి నుండి లక్ష్మి హాస్పిటల్ కి వచ్చి, చికిత్స అనంతరం తిరిగి అక్కడి నుండి వాకలపూడి వెళ్ళుటకు ఏ విధమైన రవాణా సౌకర్యం దొరకనందున WOMEN DROP AT HOME HELP LINEకు రాత్రి 12:55కు ఫోన్ చేశారు.

వెంటనే కాకినాడ లక్ష్మి హాస్పిటల్ వద్ద ఉన్న ఆమె వద్దకు ఉమెన్ డ్రాప్ ఎట్ హెూమ్ వాహనము మహిళా కానిస్టేబుల్ తో వెళ్లడం జరిగింది. రాత్రి డ్యూటీలో ఉన్న ట్రాఫిక్ సిఐ., శ్రీ చైతన్య కృష్ణ, నైట్ డ్యూటిలో విధులు నిర్వహించుచున్న , ఉమెన్ డ్రాప్ ఎట్ హెూమ్ మహిళా సిబ్బంది, సదరు మహిళను 'ఉమెన్ డ్రాప్ ఎట్ హెూమ్' వాహనంలో, హార్బర్ పేట, వాకలపూడిలోని ఆమె ఇంటి వద్దకు భద్రంగా చేర్చడం జరిగింది.

అర్ధరాత్రి రవాణా సౌకర్యం లేక బాధపడుతున్న ఆమెను వాకలపూడిలోని వారి ఇంటి వద్దకు ఒక్క ఫోన్ కాల్ తో భద్రంగా చేర్పించి, వారి కుటుంబ సభ్యులకు అప్పగించడానికి సహకరించిన కాకినాడ జిల్లా పోలీస్ ఎస్పీ ఎం.రవీంద్రనాథ్ బాబు , ఐపీఎస్‌కి, రాత్రి డ్యూటీలో ఉన్న మహిళా పోలీసులకు, రాత్రి డ్యూటీలో ఉన్న ట్రాఫిక్ సిఐ చైతన్య కృష్ణ గారికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఏపీ జేపసీ అమరావతి ఉద్యోగుల కీలక నిర్ణయం..!

ఏపీ జేఏసీ అమరావతి ఉద్యోగుల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలనే డిమాండ్లతో ఈ నెల 8 నుంచి మలిదశ ఉద్యమానికి సిద్ధం అవుతోంది. వచ్చే నెలలో ఉద్యోగుల ప్రాంతీయ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించింది. ప్రభుత్వం స్పందించక పోతే చలో విజయవాడ తరహా కార్యక్రమానికి దిగుతామని ప్రకటించింది. రెండో దశ ఆందోళన ఈ నెల 29 వరకు కొనసాగుతుందని జేఏసీ నేతలు ప్రకటించారు. ఈ సారి ఉద్యమంలో భాగంగా కొత్త తరహా నిరసనలకు సిద్దమయ్యారు.

ఉద్యోగల సంఘాల నిరసనలు: ఉద్యోగుల సమస్యల పరిష్కారం, ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలనే డిమాండ్లతో ఈ నెల 8 నుంచి మలిదశ ఉద్యమానికి సిద్ధం అవుతున్నట్లు ఏపీ జేఏసీ అమరావతి ఉద్యోగుల సంఘం నేతలు స్పష్టం చేశారు. ఈ నెల 5వ తేదీ నుంచి 29 వరకు రెండో దశ ఉద్యమంలో భాగంగా రాష్ట్రంలోని ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టనున్నట్లు జేఏసీ నేతలు ప్రకటించారు.

ఈ నెల 10 తేదీన నల్ల మాస్కులు ధరించి.. స్పందన కార్యక్రమంలో 26 జిల్లాల్లో కలెక్టర్లకు ఉద్యోగుల డిమాండ్ల పై మెమోరాండం ఇవ్వనున్నారు. 11వ తేదీన ఒక్క రోజు సెల్ ఫోన్లలో ప్రభుత్వ యాప్?ల వినియోగాన్ని నిలుపుదల చేయాలని నిర్ణయించింది. 12వ తేదీన 26 జిల్లాల ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు అన్ని జిల్లా కలెక్టరేట్ల వద్ద వారి సమస్యలపై ధర్నాకు నిర్ణయించారు.

వినూత్నం కార్యక్రమాలు..: జేఏసీ తమ నిరసనల్లో భాగంగా వినూత్న కార్యక్రమాలను డిసైడ్ చేసింది. అందులో భాగంగా ఈ నెల 15వ తేదీన మరణించిన సీపీఎస్, పదవీ విరమణ చెందిన ఉద్యోగుల కుటుంబాల ఇళ్లను సందర్శించాలని నిర్ణయించింది. అదే విధంగా అన్ని కలెక్టరేట్ల వద్ద సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలపై ధర్నా నిర్వహించేలా డిసైడ్ అయ్యారు.ఈ నెల 20వ తేదీన ప్రతి నెలా జీతాల ఆలస్యానికి నిరసనగా బ్యాంకర్లను కలిసి విజ్ఞప్తి చేయనున్నట్లు పేర్కొంది.

ఈఎంఐ చెల్లింపుల పై ఒత్తిడి చేయవద్దని, ఫెనాల్టీలు వేయవద్దని కోరుతూ ప్రధాన బ్యాంకులను కోరనున్నారు. ఈ నెల 27న రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల ఇళ్లను సందర్శించి ప్రతినెలా ఆలస్యంగా పెన్షన్ వస్తున్నందున వారి సమస్యలపై పరామర్శ కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించారు. ఇతర ఉద్యోగ సంఘాలు తమ పోరాటానికి కలిసి రావాలని బొప్పరాజు కోరారు.

చలో విజయవాడ..: ఉద్యమ కార్యాచరణలో భాగంగా నాలుగు జిల్లాల్లో ప్రాంతీయ సమావేశాలకు నిర్ణయించారు. ప్రభుత్వం నుంచి తాము ఆశిస్తున్న విధంగా స్పందన రాకపోతే ఛలో విజయవాడ నిర్వహిస్తామని వెల్లడించారు. పే స్కేల్లో జరిగిన మోసం తో ప్రతీ ఉద్యోగికి అన్యాయం జరుగుతోందని బొప్పరాజు చెప్పుకొచ్చారు. పీఆర్సీ అరియర్ నుంచి డీఏ అరియర్లను వేరు చేయాలని కోరామని, 12 పీఆర్సీ కమిషనర్ నియామకం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

కొత్త డీఏ ల గురించి ఆర్థిక శాఖ మాటే ఎత్తటం లేదని వాపోయారు. గ్రామ వార్డు సచివాలయాల్లో తీవ్రమైన పనిభారం ఉంటోందని చెప్పారు. మహిళా రక్షణ కార్యదర్శులను హఠాత్తుగా పోలీసులుగా మార్చేసి బలవంతం చేస్తున్నారని, అసలు వారికి శిక్షణ లేకుండా పోలీసులని ఎలా పిలుస్తారని నిలదీసారు. ఇదే సమయంలో ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపైన సానుకూలంగా ఉన్నామని చెబుతోంది.

# మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించిన అమరావతి రైతులు




ఏపీలో వైసీపీ ప్రభుత్వం అమరావతి రాజధానిలో భూములపై తీసుకున్న ఓ కీలక నిర్ణయం ఇప్పుడు ప్రకంపనలు రేపుతోంది. దీనిపై ప్రభుత్వం ఇప్పటికే జీవో నంబర్ 45 కూడా జారీ చేసింది. దీనిపై స్థానిక రైతులు హైకోర్టును ఆశ్రయించినా మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరించింది. దీంతో ఇప్పుడు అమరావతి రైతులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు రైతులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు.

అమరావతి రాజధానిలో భూముల్ని అన్ని ప్రాంతాలవారికి కేటాయించేందుకు వీలుగా వైసీపీ ప్రభుత్వం జీవో నంబర్ 45 తీసుకొచ్చింది. దీనిపై స్థానికంగా ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటికే మూడు రాజధానుల నిర్ణయం నేపథ్యంలో అమరావతిలో నిర్మాణ పనులు చేయకుండా పక్కనబెట్టేసిన వైసీపీ సర్కార్.. ఇప్పుడు తాము రాజధాని కోసం ఇచ్చిన భూముల్ని ఇతర ప్రాంతాల వారికి పంచేందుకు సిద్ధమవుతుండటంపై రైతుల్లో ఆక్రోశం కనిపిస్తోంది.

అమరావతిలో భూముల్ని ఇతర ప్రాంతాలవారికి కేటాయించేందుకు వీలుగా ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్ని సవాల్ చేస్తూ రైతులు ఇవాళ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. రైతుల పిటిషన్ పై సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయవాది శేషాద్రి నాయుడు సీజే ధర్మాసనం ఎదుట ప్రస్తావించారు. దీంతో ఈ నెల 14న ఈ పిటిషన్ ను విచారిస్తామని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. ఈ నెల 10నే విచారణ జరపాలని రైతులు కోరినా అప్పటికే లిస్ట్ అయిన కేసులు ఉన్నందున 14న విచారణ చేస్తామని వెల్లడించారు.

రాజధాని అమరావతిలో ఏర్పాటుచేసిన ఆర్ 5 జోన్ లోని 1134.58 ఎకరాలలో ఎన్టీఆర్ జిల్లాకు చెందిన 24 వేల మంది నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు లబ్ధిదారులకు 583.93 ఎకరాలు, గుంటూరు జిల్లాకు చెందిన లబ్ధిదారులకు 550.65 ఎకరాలను ప్రభుత్వం ఇప్పటికే కేటాయించింది. అంతేకాదు వీటిలో పనులు చేపట్టేందుకు టెండర్లు కూడా ఆహ్వానిస్తోంది. త్వరలో ఈ పనులు కూడా మొదలుకానున్నాయ.. ఈ నేపథ్యంలో రైతులు వెంటనే జోక్యం చేసుకోవాలని హైకోర్టును కోరినా స్పందించకపోవడంతో ఇప్పుడు సుప్రీంకోర్టు తలుపుతట్టారు.

# ఏపీలో మరో కొత్త జిల్లా ఇదే!



ఏపీలో వైఎస్ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 26 జిల్లాలను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఏపీలో 25 పార్ల మెంటు స్థానాలు ఉండగా ఒక్కో పార్లమెంటు నియోజకవర్గ కేంద్రాన్ని జిల్లాగా ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా మొదట 25 జిల్లాలు ఏర్పాటు చేసింది. అయితే ఏజెన్సీ ప్రాం తాలు మన్యం ప్రాంతాలు గిరిజన ప్రాంతాలన్నింటినీ కలిపి ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామరాజు జిల్లా మరీ పెద్దది అయిపోవడంతో ఏజెన్సీ ప్రాంతాలను రెండు జిల్లాలుగా పార్వతీపురం మన్యం అల్లూరి సీతారామరాజు జిల్లాలను చేసింది. దీంతో ఏపీలో మొత్తం 26 జిల్లాలు అయ్యాయి.

కాగా మన్యం ప్రాంతాలను రెండు జిల్లాలుగా చేసినప్పటికి ఇంకా మారుమూల ప్రాంతాలకు జిల్లా కేంద్రాలు దూరమై పోతుం డటంతో మరొక కొత్త జిల్లాను ఏర్పాటు చేయడానికి ప్రభు త్వం నిర్ణయించిందని తెలుస్తోంది. ఈ మేరకు డిప్యూటీ సీఎం గిరిజన సంక్షేమ మంత్రి పీడిక రాజన్న దొర తెలిపారు. ఏజెన్సీ మన్యం ప్రాంతాలతో మరొక జిల్లాను ఏర్పాటు చేయడానికి సీఎం జగన్ నిర్ణయించారని రాజన్న దొర వెల్లడించారు.

కాగా గతంలోనే రంపచోడవరం కేంద్రం కొత్త జిల్లా ఏర్పా టు అవుతుందని వార్తలు వచ్చాయి. అయితే అల్లూరి సీతారామరాజు జిల్లాకు పాడేరును జిల్లా కేంద్రంగా చేశారు. అలాగే పార్వతీపురం మన్యంకు పార్వతీపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించారు.

ఈ నేపథ్యంలో పోలవరం ముంపు ప్రాంతాలు ఆ ప్రాజెక్టు వల్ల నిర్వాసితులయ్యే గ్రామాలన్నింటిని కలిపి మరొక కొత్త జిల్లాను ఏర్పాటు చేసే ఉద్దేశంతో ప్రభుత్వం ఉందని చెబు తున్నారు. ఈ జిల్లాను పోలవరం పేరుతో ఏర్పాటు చేస్తారని అంటున్నారు. దీనికి రంపచోడవరం జిల్లా కేంద్రంగా ఉంటుందని పేర్కొంటున్నారు.

వాస్తవానికి గతంలో కొత్త జిల్లాల ఏర్పాటు సమయంలోనే ఈ 27వ జిల్లాను ఏర్పాటు చేయడానికి కసరత్తు చేశారు. అయితే స్థానిక ఇబ్బందులు ప్రజల అభ్యంతరాలు పరిపాలన పరంగా ఉన్న ఇబ్బందులు వంటి కారణాలతో ఆ ప్రతిపాదన వాయిదా పడింది. ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికలు వస్తున్న వేళ మరోసారి కొత్త జిల్లా ఏర్పాటుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

# మిషన్ వాత్సల్య పథకానికి ఆదాయ పరిమితిని రూ. 2,00,000/- లకు పెంచాలి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కేంద్ర ప్రభుత్వం అనాధ పిల్లలకు, తల్లి లేదా తండ్రి చనిపోయిన పిల్లలకు వాళ్ళ పోషకార్థం ప్రతి నెల 4వేల రూ?లు ఇవ్వాలని మిషన్ వాత్సల్య పథకాన్ని తీసుకువచ్చింది. ఈ పథకం ఒంటరి మహిళలకు కొంత ఉపసమనం కలిగిస్తుంది. కాకపోతే పట్టణ ప్రాంతాల్లో ఈ పథకానికి సం?రానికి 96వేలు రూ?లు లేదా అంతకన్నా తక్కువ ఆదాయం వచ్చే తల్లి లేదా తండ్రి అర్హులుగా ప్రకటించారు. ఈ ఆదాయ పరిమితి సం?రానికి 2లక్షల రూ?లకు పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని సిఐటియు విశాఖజిల్లా కమిటీ కోరుతున్నది. ప్రస్తుతం వున్న జీవన ప్రమాణాల నేపథ్యంలో నెలకు కనీసం 15వేల రూ?లు ఆదాయం వచ్చినవాళ్ళుకూడా బ్రతకలేని పరిస్థితి పట్టణ ప్రాంతంలో వుంది. అలాగే కేంద్ర ప్రభుత్వం ఇడబ్ల్యుఎస్ కోటా క్రింద ఆదాయ పరిమితిని సం?రానికి 8లక్షలుగా నిర్ణ యించింది. పట్టణ ప్రాంతాల్లో పేదరిక ఆదాయ పరిమితిని నెలకు 12వేల రూ?లుగా నిర్ణయించింది. ఈ పథకానికి కేవలం నెలకు 8వేల రూ? ఆదాయ పరిమితిగా నిర్ణయిం చడం వలన అత్యధిక మంది ఒంటరి మహిళలను, వితంతు మహిళలను ఈ పథకం నుండి దూరం అవుతారు. ఇప్పటికే ఒంటరి మహిళలలు అనేకమంది నేరుగా ప్రధాన మంత్రికి ఈ ఆదాయ పరిమితిని 96వేలు నుండి 2లక్షలకు పెంచాలని విజ్ఞప్తి లేఖలు పంపించారు. కావున కేంద్ర ప్రభుత్వం తక్షణమే సానూకులంగా తగిన నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాం. ఈ పథకానికి ధరఖాస్తు తేదిని పొడిరగించవలసినదిగా కోరుతున్నాం. ఒంటరి మహిళలు ఈ పథకం విషయమై సహాయ సహకారులు పొందేందుకు 7382626772 నెంబరుకి ఫోన్ చేయవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాం.

# పరవాడలో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** భారత జనతా పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం పరవాడ మండల కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండా ఎగురవేసి కార్యకర్తలకు,ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీనీ నిర్మించి ,పార్టీ కోసం,ప్రజల కోసం తమ జీవితాలను త్యాగం చేసిన పార్టీ నాయకులను స్మరించుకున్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టాభి ప్రసాద్ ,మండల అధ్యక్షులు పిల్లా సతీష్ ,సీనియర్ నాయకులు ముత్యాల అప్పారావు, దాలిబోయిన సంజీవరావు , గండి నమో బాబు మరియు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# నీరసంగా, బద్ధకంగా ఉంటుందా..?



మనం రోజంతా ఉత్సాహంగా, యాక్టివ్‌గా ఉండటానికి ఎనర్జీ చాలా అవసరం. మన శరీరంలోని శక్తి.. మన లైఫ్ క్వాలిటీని, ప్రొడక్టివిటీని నిర్ణయించే కీలకమైన అంశం. కొన్నిసార్లు విపరీతమైన బద్ధకం, అలసత్వం మనల్ని ఆవహిస్తూ ఉంటుంది. వీటి కారణంగా.. మనకు తెలియకుండానే శరీరం నిస్సత్తువగా మారుతుంది. ఇలా ఉంటే రోజంతా బద్ధకంగానే ఉంటుంది, మనం మొదలుపెట్టిన పనులు కూడా పూర్తికావు. ఈ బద్ధకం కారణంగా, అనేక ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. నిద్రలేమి, ఒత్తిడి, చెడు ఆహార అలవాట్లు, వైద్య పరిస్థితుల కారణంగా.. శరీరం నిస్సత్తువగా మారే అవకాశం ఉంది. కొన్ని ఆహార పదార్థాలు మన శక్తి స్థాయిలను పెంచడానికి, అలసటను దూరం చేయడానికి సహాపడతాయి. ఇవి మిమ్మల్ని యాక్టివ్‌గా, ఉత్సహాంగా ఉంచుతాయి.

**అరటిపండ్లు..** అరటిపండ్లలో కార్బోహైడ్రేట్లు, డైటరీ ఫైబర్, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. దీనిలో గ్లూకోజ్, ఫ్రక్టోజ్ వంటి న్యాచురల్ షుగర్స్ ఉంటాయి. ఇవి శరీరానికి తక్షణ శక్తిని ఇస్తాయి. అరటిపండ్లులో అధిక మొత్తంలో విటమిన్ బి6 ఉంటుంది. ఇది జర్ణక్రియలను మెరుగుపరుస్తుంది. ఇది ఆహారాన్ని శక్తిగా మార్చడంలో కీలక పాత్ర పోషిస్తుంది. విటమిన్ బి6 హిమోగ్లోబిన్‌ల ఉత్పత్తిలో పాల్గొంటుంది. రక్తలేమి కారణంగానూ.. నిస్సత్తువ ఎదురయ్యే అవకాశం ఉంది.

**నట్స్ & సీడ్స్:** నట్స్‌లో ప్రొటీన్స్, ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరీకరించడానికి, శక్తిని స్థిరంగా అందించడంలో తోడ్పడతాయి. నట్స్, విత్తనాలలో ఐరన్, విటమిన్ ఇ వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. ఇవి ఇన్ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి, రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తాయి. నట్స్‌లోని మెగ్నీషియం మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది.

**ఆకుకూరలు:** ఆకుకూరల్లో ఐరన్ అధిక మొత్తంలో ఉంటుంది. ఇది కణాలకు ఆక్సిజన్‌ను రవాణా చేయడానికి, శక్తి జీవక్రియను ప్రోత్సహిస్తుంది. ఆకుకూరల్లో మెగ్నీషియం కూడా మెండుగా ఉంటుంది.. ఇది అహారాన్ని శక్తిగా మార్చడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అదనంగా.. ఆకు కూరలల్లో విటమిన్ సి, ఇ వంటి యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఇన్ఫ్లమేషన్ తగ్గిస్తాయి, సెల్యులార్ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి.

**ఫ్యాటీ ఫిష్** .. సాల్మన్, ట్యూనా,సార్డినెస్ వంటి కొవ్వు చేపలలో మెండుగా ఉండే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్ మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది, వాపును తగ్గిస్తుంది. వాటిలో విటమిన్ డి కూడా అధికంగా ఉంటుంది. ఇది ఎముకల ఆరోగ్యాన్ని, రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది. ఫ్యాటీ ఫిష్‌లోని అధిక ప్రొటీన్, హెల్తీ ఫ్యాట్స్ శక్తిని స్థిరంగా అందిస్తాయి, అలసటను దూరం చేస్తాయి.

**తృణధాన్యాలు..** బ్రౌన్ రైస్, క్వినోవా, వోట్స్ వంటి తృణధాన్యాల్లో కార్బోహైడ్రేట్లు, డైటరీ ఫైబర్, బి విటమిన్లు, ఐరన్ వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. ఇవి శక్తిని స్థిరంగా అందిస్తాయి, రోజంతా రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరీకరించడంలో సహాయపడతాయి. తృణధాన్యాలలో లిగ్నాన్స్ వంటి ఫైటోన్యూట్రియెంట్లు ఉంటాయి. ఇవి ఇన్ఫ్లమేషన్‌ను తగ్గించి, సెల్యులార్ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి.

**బెర్రీలు..** బ్లూబెర్రీస్, రాస్ప్బెర్రీస్, స్ట్రాబెర్రీస్ వంటి బెర్రీలు యాంటీఆక్సిడెంట్ల స్టోర్ హౌస్. వీటిలో సహజ చక్కెరలు, డైటరీ ఫైబర్, విటమిన్ సి వంటి ముఖ్యమైన పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తాయి, సెల్యులార్ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి. బెర్రీలను మీరు స్నాక్‌గా తీసుకుంటే.. తక్షణ శక్తి లభిస్తుంది. అలసట తగ్గుతుంది.

**హెర్బల్ టీలు..** గ్రీన్ టీ, అల్లం టీ , చమోమిలే టీ వంటి హెర్బల్ టీలలో యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ కాంపౌండ్స్ గొప్పగా ఉంటాయి. ఇవి మెదడు ఆరోగ్యానికి మేలు చేస్తాయి, బ్రెయిన్‌ను యాక్టివ్ చేసి.. బద్ధకాన్ని దూరం చేస్తాయి. హెర్బల్ టీలు తాగితే.. మీరు రిలాక్స్‌గా ఫీల్ అవుతారు. ఇవి ఒత్తిడి స్థాయిలను తగ్గిస్తాయి, ప్రశాంతమైన నిద్రను ప్రోత్సహిస్తాయి.

# వేసవిలో ఈ 5 రకాల మసాలాలకు దూరంగా ఉంటే మీ ఆరోగ్యానికి మంచిది.!



ఆహారం మన ఆరోగ్యంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. మీరు బయట తినాలనుకున్నా లేదా ఇంట్లో వండుకోవాలనుకున్నా, వాతావరణం లేదా సీజన్‌తో సంబంధం లేకుండా మేము ఎల్లప్పుడూ మా భోజనంలో ఉపయోగించే కొన్ని మసాలాలు ఉన్నాయి.

సాంప్రదాయ వంటలలో లేదా మన ప్రాచీన ఆచారాలలో, పసుపు, ఎర్ర మిరపకాయలు, అల్లం వంటి సాధారణ సుగంధ ద్రవ్యాలు రోజువారీ వంటలలో ఉపయోగించే కొన్ని ముఖ్యమైన పదార్థాలు. ఈ మసాలాలు మీకు వివిధ ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి.

కానీ, ఈ మసాలాలు వేసవిలో మీ ఆరోగ్యాన్ని నిశ్శబ్దంగా ప్రభావితం చేస్తాయి. కాలానుగుణంగా తగిన ఆహారం తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. ఈ కథనంలో, ఈ వేసవిలో మీ ఆహారంలో మసాలా దినుసులను చేర్చుకునే ముందు మీరు తెలుసుకోవలసిన మసాలా దినుసుల గురించి మరియు మీరు ఎందుకు అతిగా తినకూడదు అనే దాని గురించి తెలుసుకోండి.

నిపుణులు ఏమంటున్నారు? భారతీయ ఆహారం దాని గొప్ప రుచి మరియు ఆరోగ్యానికి ప్రసిద్ధి చెందింది. ఇది ఏదైనా వంటకం యొక్క రుచిని తక్షణమే పెంచుతుంది. విభిన్న లక్షణాలతో సుగంధ ద్రవ్యాలు ఉన్నాయి. మరియు వాటిని సంబంధిత సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని వాడాలి. అజ్వైన్, ఎర్ర మిరపకాయలు, పసుపు, అల్లం మరియు వెల్లుల్లి వంటి సుగంధ ద్రవ్యాలు వేడిగా ఉంటాయి. వేసవి ఆహారంలో ఈ మసాలా దినుసులను చేర్చడం వల్ల శరీరంలో వేడి పెరగడం, జీర్ణక్రియ లోపాలు మరియు అసౌకర్యాలు, చర్మంపై దద్దుర్లు, మొటిమలు మొదలైనవి. నిపుణులు సలహా ఇస్తున్నది ఇదే.

ఏవి తినాలి? వేసవిలో చల్లదనాన్ని ఇచ్చే మెంతులు, మెంతులు, కొత్తిమీర వంటి మసాలా దినుసులను ఉపయోగించండి. ఇవి శరీరంపై శీతలీకరణ ప్రభావాన్ని కలిగి ఉంటాయి మరియు తీవ్రమైన వేడి తరంగాల మధ్య శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడంలో సహాయపడతాయి.

అల్లం అల్లంలో శక్తివంతమైన ఔషధ గుణాలు ఉన్నాయి. ఇది గ్యాస్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది మరియు జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. కానీ, ఇది అధిక విరేచనాలకు దారి తీస్తుంది. అయితే, దీన్ని కొద్దిగా నమలడం ఎల్లప్పుడూ జీర్ణక్రియకు సహాయపడుతుంది. వేసవిలో అల్లం ఎక్కువగా తీసుకోవడం వల్ల శరీరంలో వేడి ఎక్కువగా ఉంటుంది.

వెల్లుల్లి వెల్లుల్లిలో పోషకాలు మరియు యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. కానీ వేసవిలో ఈ సాధారణ మసాలాను ఎక్కువగా ఆహారంలో చేర్చుకోవడం వల్ల శరీరంలో వేడి మరియు చెమట ఏర్పడుతుంది. అయినప్పటికీ, ఈ మసాలా యొక్క మితమైన వినియోగం %ూణూ% స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. రోగనిరోధక శక్తి మరియు జీవక్రియను పెంచుతుంది. కాబట్టి, మీ మసాలాను తెలివిగా ఉపయోగించండి!

ఎర్ర మిరపకాయలు ఎర్ర మిరపకాయలు మరియు ఇతర మిరప ఆధారిత సుగంధ ద్రవ్యాలలో క్యాప్సైసిన్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఒక రసాయనం. ఇది మసాలా రుచిని ఇస్తుంది. ఈ మూలకాల ఉనికి ఇంద్రియ న్యూరాన్‌లను ప్రేరేపిస్తుంది. దీని వలన వేడి, చెమట మరియు శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది. ఎండాకాలంలో మిరపకాయలను ఎక్కువగా తీసుకోకుండా ఉండటం మంచిది.

అజ్వైన్ ఈ సాధారణ మసాలా భారతీయ వంటకాల్లో విస్తృతంగా ఉపయోగించబడుతుంది. కానీ ఈ మసాలాను ఎక్కువగా తినడం వల్ల శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది. ఎందుకంటే ఇది వెచ్చని శక్తిని కలిగి ఉంటుంది. ఈ మసాలా అధిక బరువు తగ్గడానికి మరియు కొవ్వును కాల్చడానికి సహాయపడుతుంది. కానీ అదే సమయంలో అది విరేచనాలకు కూడా దారి తీస్తుంది.

పసుపు పసుపును ఎక్కువగా తీసుకోవడం వల్ల శరీరంలో వేడి పెరుగుతుంది. ఎందుకంటే పసుపులో వెచ్చని శక్తి ఉంటుంది. ఇది అపానవాయువు, మలబద్ధకం లేదా అతిసారం వంటి జీర్ణ రుగ్మతలకు దారి తీస్తుంది. శరీరంలోని అధిక వేడి వల్ల మొటిమలు మరియు చర్మంపై దద్దుర్లు కూడా వస్తాయి.

# ఒక మస్కిటో కాయిల్ 100 సిగరెట్ల కంటే ప్రమాదకరం



వేసవి కాలం రాగానే దోమల బెడద కూడా పెరుగుతుంది. ఈ దోమల బెడదను నివారించడానికి, చాలా మంది మస్కిటో కిల్లర్ కాయిల్స్‌ను ఉపయోగిస్తారు. కానీ దోమలను చంపే ఈ కాయిల్స్ మీ ఆరోగ్యానికి తక్కువ ప్రమాదకరం కాదని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు.


దీని నుండి వెలువడే పొగ మీ శరీరంలో అనేక వ్యాధులను కలిగిస్తుంది. ఆ రసాయనాలు కాయిల్‌లో ఉపయోగించబడతాయి, వీటిని బగ్ స్ప్రేలో కూడా ఉపయోగిస్తారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, మీ శరీరానికి ప్రమాదకరం కాని దోమలను చంపడానికి మస్కిటో కిల్లర్ కాయిల్‌ను ఉపయోగించకుండా ఇతర మార్గాలను ఉపయోగించాలి.

ఒక కాయిల్ 100 సిగరెట్ల కంటే ప్రమాదకరమైనది ఒక కాయిల్ 100 సిగరెట్‌లంత ప్రమాదకరమని మరియు ఇది చాలా ఎక్కువ %ూవీ% 2.5 పొగను విడుదల చేస్తుందని ఒక పరిశోధనలో కనుగొనబడింది. పొగాకు పొగ దాని నుండి బయటకు రాకపోయినా, శరీరానికి హాని కలిగించే అనేక అంశాలు ఇందులో ఉన్నాయి. మస్కిటో కిల్లర్ కాయిల్ నుండి బెంజోపైరిన్స్, బెంజోఫ్లోరోఈథేన్ వంటి మూలకాలు బయటకు వస్తాయి. అదే సమయంలో, దోమలను చంపే ఈ నాణెం మీ శరీరానికి మరింత హాని చేస్తుంది.

ఆస్తమా వస్తుందనే భయం కాయిల్ పొగను నిరంతరం బహిర్గతం చేయడం వల్ల, శ్వాస సమస్యలు మొదలవుతాయని అనేక పరిశోధనలలో వెల్లడైంది. దీని మితిమీరిన పరిచయం ఊపిరితిత్తులపై కూడా ప్రభావం చూపుతుంది. వైద్యుల ప్రకారం, ఎవరైనా కాయిల్ పొగను ఎక్కువసేపు పీల్చుకుంటే, ఆస్తమా వస్తుందనే భయం పెరుగుతుంది. దీనితో పాటు, ఇది పిల్లలలో స్థిరమైన భయానికి కూడా కారణం కావచ్చు.

చర్మం మరియు కళ్ళపై ప్రభావాలు కాయిల్ నుండి వెలువడే పొగ శ్వాసకోశ సమస్యలను కలిగించడమే కాకుండా చర్మం మరియు కళ్ళపై కూడా ప్రభావం చూపుతుంది. దీని వల్ల కళ్లలో మంట వంటి సమస్యలు మొదలవుతాయి. నివారణ: దోమలు బయటకు వచ్చే వరకు తలుపులు తెరిచి ఉంచాలి. లేదంటే ఇంట్లోకి దోమలు రాకుండా మెష్ డోర్ పెట్టుకోవాలి.

# ఏ పని చేయకపోయినా అలసిపోయినట్లు ఫీల్ అవుతున్నారా



ఈ మధ్య కాలంలో చాలా మంది కొంచెం పని చేసినా తెగ అలసిపోతున్నారు. ఇది అనారోగ్యానికి కారణం అని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అధిక వ్యాయామం, తగినంత విశ్రాంతి లేకపోవడం, మంచి నిద్ర లేకపోవడం వల్ల కూడా అలసట వస్తుంది. వీటన్నింటికీ విరుద్ధంగా, తరచుగా అలసట రావడం ప్రారంభిస్తే, అది ఆందోళన కలిగించే విషయం అని వైద్యులు చెబుతున్నారు. అందుకే సకాలంలో కొన్ని ఆరోగ్య అంశాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

వాస్తవానికి, మన శరీరం పనిచేయడానికి పోషకాలు అవసరం. వీటి లోపం వల్ల శరీరంలో అనేక సమస్యలు వస్తాయి. శరీరంలో ఐరన్ లోపం ఉంటే కూడా అలసట వస్తుంది. అలసి పోకుండా ఉండాలంటే శరీరానికి కావాల్సిన పోషకాలు తగినంత అందాల్సిన అవసరం ఉంది. ఆహారంలో తగినంత ఐరన్, మెగ్నీషియం, జింక్, విటమిన్ సి, బి కాంప్లెక్స్ (B1, B2, B3, B5, B6, B8, B9, B12) ఉండకపోతే అలసట వస్తుంది. కాబట్టి అలసటను దూరం చేసుకునే మార్గాలేంటో తెలుసుకుందాం.

**ఇలా చేస్తే అలసట పోతుంది:** అదనపు ప్రొటీన్ డైట్ తీసుకోండి ప్రొటీన్ స్టామినా లెవెల్స్‌ని మెయింటైన్ చేయడానికి బలాన్ని పెంపొందించడానికి సహాయపడుతుంది. శరీరంలోని కండరాల నొప్పులను మాత్రమే ప్రొటీన్ నయం చేస్తుంది.శరీరంలో ప్రొటీన్ లోపం ఉంటే కండరాలు బలహీనపడతాయి. అథ్లెట్లు లేదా చురుకైన జీవనశైలి ఉన్న వ్యక్తులు తమ ఆహారంలో లేదా సప్లిమెంట్ల రూపంలో ప్రొటీన్‌ను తీసుకోవడానికి ఇది కారణం.

**తగినంత నీరు:** రీరంలో శక్తి కోసం కేలరీలు ఎంత అవసరమో, అదే విధంగా తగినంత నీరు కూడా అవసరం. కనెక్టికట్ విశ్వవిద్యాలయం నుండి జరిపిన పరిశోధనలో తేలికపాటి నిర్జలీకరణం (నీరు లేకపోవడం) కూడా వ్యక్తి మానసిక స్థితి, శక్తి స్థాయి స్పష్టంగా ఆలోచించే సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తుందని కనుగొంది. డీ హైడ్రేషన్ ఏకాగ్రత, అలసట, ఆందోళనను ప్రభావితం చేస్తుంది. ఇది మహిళలను ఎక్కువగా ప్రభావితం చేస్తుంది.

**కాఫీని తగ్గించండి** : ను ఉదయం కాఫీ తాగే వరకు నాతో మాట్లాడకు' అనేది ఇంటర్నెట్‌లో బాగా తెలిసిన మెమ్. కెఫిన్ ప్రేమికులు, ముఖ్యంగా కాఫీ లేదా టీ శక్తినిచ్చే మోతాదు లేకుండా తమ రోజును ప్రారంభించలేని వారు. నిజానికి, పగటిపూట కెఫీన్ ఎక్కువగా తీసుకోవడం వల్ల అలసట వైపు నెట్టవచ్చు. కాబట్టి కెఫిన్ తీసుకోవడం తగ్గించండి.

**ఆల్కహాల్‌కు బై చెప్పండి** : ఒక గ్లాసు ఆల్కహాల్ మీ శక్తి స్థాయిలను సగానికి తగ్గించగలదు. హార్వర్డ్ హెల్త్ పబ్లిషింగ్ ప్రకారం, ఆల్కహాల్ మీ శరీరాన్ని డీహైడ్రేట్ చేయడమే కాకుండా నిద్ర, డైట్ విధానాలకు ఆటంకం కలిగిస్తుంది. ఆల్కహాల్ శరీరంలోని ఎపినెఫ్రిన్ స్థాయిని పెంచుతుంది. ఇది ఒత్తిడి హార్మోన్లను పెంచుతుంది. దీని కారణంగా రాత్రి నిద్రపోవడం కష్టం అవుతుంది.

**సరైన ఆహారం తినండి** : క్ ఫుడ్, ప్రాసెస్డ్ ఫుడ్ తినకండి. ఇది అలసటను మరింత పెంచుతుంది. ఆరోగ్యకరమైన ఆహారంలో ముఖ్యమైన విటమిన్లు ఖనిజాలను వివిధ మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. కాబట్టి పండ్లు, పచ్చి కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలి.

# అల్యూమినియం ఫాయిల్‌లో ఆహారం ప్యాక్ చేస్తున్నారా..?



రోజూ వంట చేసే ఇళ్లలో మిగిలిపోయిన వాటిని తప్పనిసరిగా ఫ్రిజ్‌లో నిల్వ చేస్తుంటారు. అందుకోసం చాలా మంది అల్యూమినియం ఫాయిల్‌ను ఉపయోగిస్తుంటారు. అదేవిధంగా టిఫిన్ తీసుకువెళ్లేందుకు అల్యూమినియం ఫాయిల్ వాడేవారు కూడా ఉన్నారు. అల్యూమినియం ఫాయిల్‌లో ఆహారాన్ని చుట్టడం చాలా ఆరోగ్యకరమైనదేనా..? దీని వెనుక ఉన్న వాస్తవాల గురించి ఎప్పుడైనా ఆరా తీశారా?. అల్యూమినియం ఫాయిల్ సౌలభ్యం కోసం ఆహారాన్నిప్యాక్ చేయడానికి ఉపయోగిస్తారు. ఆహారాన్ని అతి తక్కువ సమయంలో, తక్కువ పనితో త్వరగా ప్యాక్‌చేసేయొచ్చు. ఆహారాన్ని వెచ్చగా ఉంచడం మరొక కారణం. కానీ చాలా మంది దాని ఆరోగ్య సమస్యలను తెలుసుకోవడానికి ప్రయత్నించరు.

నిజానికి అల్యూమినియం ఫాయిల్‌లో ఆహారాన్ని చుట్టి ఆ ఆహారాన్ని తినడం అలవాటు చేసుకోవడం ఆరోగ్యానికి అంత మంచిది కాదంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఆహారంలో లోహ-రసాయన మూలకాలు మిళితం కావడమే దీనికి కారణంగా చెబుతున్నారు. కొన్ని ఆహారాలు ఈ ప్రమాదాన్ని పెంచుతాయి. ఆహారంలో ఉప్పు, సుగంధ ద్రవ్యాల పరిమాణం, వాటి పిచ్ స్థాయిలు ఆహారంలో ఎంత మెటల్-రేకు శోషించబడతాయో కూడా నిర్ణయిస్తాయి.

చాలా మంది ఆహారాన్ని సంరక్షించడానికి అల్యూమినియం ఫాయిల్‌ను ఉపయోగిస్తుంటారు. కానీ, ఆహారాన్ని అలా గట్టిగా చుట్టడం వల్ల అందులో గాలి ఉండదు, అలాగే ఆహారం అలాగే ఉండకుండా త్వరగా పాడయ్యే అవకాశం ఉంది. ఇది బ్యాక్టీరియా వంటి వ్యాధికారక కారకాలకు అనుకూలమైన వాతావరణాన్ని కూడా సృష్టిస్తుంది. ముఖ్యంగా పాల ఉత్పత్తులు, చేపలు, మాంసం వంటకాలు చెడిపోయే అవకాశం ఎక్కువగా ఉంది.

మిగిలిపోయిన ఆహారాన్ని ఫ్రిజ్‌లో నిల్వ చేయడానికి మీరు క్లాంగ్ ర్యాప్, ప్లాస్టిక్ కంటైనర్లు లేదా గాజు కంటైనర్‌లను ఉపయోగించవచ్చు. ఇవి మరింత సురక్షితమైనవి. టొమాటోలు, సిట్రస్ పండ్లు, గరం మసాలా, జీలకర్ర, పసుపు, కూరలు, పచ్చళ్లు, చీజ్, వెన్న అల్యూమినియం ఫాయిల్‌లో ఉంచకూడదు. అల్యూమినియం ఫాయిల్‌ను శాండ్‌విచ్‌లు, బ్రెడ్, కేకులు, మఫిన్‌లు, కాల్చిన కూరగాయలు, చికెన్ వంటి వంటకాలను నిల్వ చేయడానికి ఉపయోగించవచ్చు.

# వేసవిలో గుడ్లు తినకూడదా, తింటే కలిగే అనర్థాలేంటి



వాస్తవానికి గుడ్లు ఆరోగ్యానికి చాలా లాభ దాయకమైనవి. ఎందుకంటే ఇందులో ప్రొటీన్లు, కాల్షియం వంటి పోషకాలు అత్యధికంగా ఉంటాయి. ఫలితంగా శరీరానికి చాలా ప్రయోజనాలు కలుగుతాయి. గుడ్లు రోజూ తీసుకుంటే చాలా లాభాలుంటాయి. ఎముకలు పటిష్టమవడం, కండరాల పెరుగుదల ఉంటుంది. కానీ ఎండాకాలంలో గుడ్లు తినడం అనారోగ్య సమస్యలకు కారణమౌతుందట. ఆశ్చర్యంగా ఉందా..నిజమే. వేసవిలో గుడ్ల వల్ల కలిగే నష్టాలేంటో తెలుసుకుందాం..

**కడుపులో వేడి పెరగడం:** వేసవిలో గుడ్లు తినడం వల్ల కడుపులో వేడి పెరిగిపోతుంది. ఎందుకంటే గుడ్ల స్వభావం వేడి చేసేది కావడమే. దాంతో బయటి వేడి, లోపలి వేడి రెండూ పెరిగిపోతాయి. ఫలితంగా కడుపు పాడవుతుంది. ఎసిడిటీ, మంట సమస్యలు తలెత్తుతాయి. అందుకే వేసవిలో సాధ్యమైనంతవరకూ గుడ్లకు దూరంగా ఉంటే మంచిది.

**జీర్ణక్రియ పాడవడం:** వేసవిలో గుడ్లు తినడం వల్ల జీర్ణ సంబంధ సమస్యలు ఉత్పన్నమౌతాయి. కడుపు నొప్పి, అజీర్తి సమస్యలు తలెత్తుతాయి. ఒకవేళ ఎండాకాలంలో గుడ్లు తినాల్సి వస్తే నీళు ఎక్కువగా తాగాలి.

**కిడ్నీలపై ప్రభావం:** ఎండాకాలంలో గుడ్లు తినడం వల్ల కిడ్నీలపై దుష్ప్రభావం పడుతుంది. ఎందుకంటే గుడ్లలో ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయి. గుడ్లు తినడం వల్ల కిడ్నీలపై ప్రొటీన్లను జీర్ణం చేసుకునేందుకు ఒత్తిడి పెరుగుతుంది. కిడ్నీ సమస్య ముందు నుంచే ఉంటే..గుడ్లు మానేయడం మంచిది.

# అన్న ఇంటికి నిప్పు పెట్టిన తమ్ముడు

## కేసు నమోదు చేసిన పోలీసులు

**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండలంలోని గుడ్డిప గ్రామం లో ఆస్తి వివాదాలతో అన్న రాజనా బాబురావు ఇంట్లో పెట్రోల్ పోసి తగలబెట్టేందుకు ప్రయత్నించిన తమ్ముడు రాజనా వెంకటేశ్వరరావును అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్టు ఎస్సై ఉమామహేశ్వరరావు తెలిపారు.అన్నదమ్ములైన రాజనా బాబురావు వెంకటేశ్వరరావు మధ్య గత కొంతకాలంగా భూమి ఆస్తి వివాదాలు నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో గత నెల 30న ఉదయం సమయంలో అన్న బాబురావు వదినతో కలసి పొలంలోకి వెళ్ళగా తమ్ముడు వెంకటేశ్వరరావు ఇంట్లోకి చొరబడి వెంట తెచ్చిన పెట్రోల్ ను సోఫా సెట్టు గదుల్లోని చల్లి నిప్పు పెట్టాడు ఇంటి పైన పెట్రోల్ చల్లి తగలబెట్టేందుకు ప్రయత్నించగా స్థానికులు రావడంతో అక్కడి నుండి పరారైనాడు ఈ ప్రమాదంలో అన్న బాబురావు కుమార్తె మత్త సత్యవతి మనుమరాలకు కాలిపోతున్న సోఫా సెట్ల మంట సెగలు తగిలి చేతులు కాలాయి ఈ ఘటనపై అన్న కుమార్తె మట్టా సత్యవతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామని తమ్ముడు వెంకటేశ్వరరావు ను బుధవారం అరెస్టు చేసి చోడవరం కోర్టుకు తరలించగా కోర్టు రిమాండు విధించినట్టు ఎస్సై ఉమామహేశ్వరరావు తెలిపారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

టెండరు నెం. 30235184, తేదీ. 28.03.2023

పని పేరు: (1) బుషింగ్ 1.125" IDx1.490" ODx1-1/4" పొడవు, DLW PT. నెం. 17160571 మరియు EMD PT నెం.8065520 ALT. నిల్ లేదా తాజా ప్రకారం, పరిమాణం: 400 నెంబర్లు (2) బుషింగ్ 1.375" IDx1.754" ODx3/4" పొడవు, DLW PT. నెం. 17161083 మరియు EMD PT. నెం. 8068058 ALT. నిల్ లేదా తాజా ప్రకారం. పరిమాణం: 400 నెంబర్లు (3) బుషింగ్ 1.815" IDx2.240" ODX-1-3/16" పొడవు DLW PT. నెం. 17161046 మరియు EMD PT. నెం. 40023592 ALT. నిల్ లేదా తాజా ప్రకారం, పరిమాణం: 540 నెంబర్లు (4) బుషింగ్ 1.815" ID x2.240" ODx5/8" పొడవు DLW PT. నెం. 17161332 మరియు EMD PT నెం. 40023405 ALT. నిల్ లేదా తాజా ప్రకారం, పరిమాణం: 400 నెంబర్లు, తనిఖీ: TPI వారిచే.

సూచన: మెటీరియల్స్‌ను 30 దినములలోగా సప్లయి చేయవలెను.

టెండరు తెరచు తేదీ మరియు సమయం: 17.04.2023న 1500 గంటలకు

పూర్తి వివరాలు లభించు వెబ్‌సైట్: www.ireps.gov.in

సీనియర్ డివిజనల్ మెటీరియల్స్ మేనేజర్, వాల్తేరు

PR-14/O/23-24


# హమాలీల సమస్యల పరిష్కారానికి చర్యలు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జిల్లా హమాలీల సమస్యలు త్వరగా పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరములో జిల్లా పౌరసరఫరా శాఖ నేతృత్వంలో గురు వారం ఏర్పాటు చేసిన సమావేశంలో హమాలీల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. హమాలీల హక్కులను కాపాడుటకు సహకరిస్తామని, అదే సమయంలో బాధ్యతగా పనులు నిర్వహించాల్సిన అవసరం ఉందని సూచించారు. జిల్లాలో పరిష్కారంకాని అంశాలు ఉంటే రాష్ట్ర స్థాయి అధికార్ల దృష్టికి తీసుకొని వెళ్ళడం జరుగుతుందని తెలిపారు. ఎం. ఎల్.ఎస్ పాయింట్స్ వద్ద మూమెంట్ ఇన్ టైం లో కంప్లీట్ చేసి సకాలం లో ఎఫ్. పి.షాప్ ల ద్వారా ఎం. డి.యు. లకు సప్లయ్ చెయ్యాలని అన్నారు. గోడౌన్ లు శుభ్రంగా వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్థానికంగా ఉండే సమస్యలను వారం రోజులలో పరిష్కారించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా పౌర స రఫరా మేనేజర్ ఎం.డి నాయక్, జిల్లా పౌర సరఫరా అధికారి కే. ఎల్. ఎన్ మూర్తి, హమాలీలు పాల్గొన్నారు.

# మా నమ్మకం-నువ్వే జగన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## వైసిపి నేత రత్నాకర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానికగవరపాలెం పెదరామస్వామి కళ్యాణ మండపం వద్ద 80 ,81వ వార్డులలో. ఏప్రిల్ 7 నుండి 14 వరకు జరగబోయే మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో భాగంగా సచివాలయ కన్వీనర్లు గృహసారథులతో సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా అనకాపల్లి పార్లమెంట్ పరిశీలికులు దాడి రత్నాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల ఏడో తారీఖున ప్రారంభం కాబో యే మా నమ్మకం నువ్వే జగనన్న కార్య క్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని ప్రతి ఒక్క కన్వీనర్ , గృహసారథులు వాళ్లకు కేటాయించిన ఇళ్లకు వెళ్లి మన ప్రభుత్వంలో జరిగే మంచిని వివరించి వారి నుంచి స్పందన తీసుకొని 8296082960 నంబర్ కి కాల్ చేయించి మా నమ్మకం నువ్వే జగనన్న అని ప్రతి ఒక్కరు తెలియజేసేలా కార్యక్రమం చేయాలని అన్నారు. మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రిగా గెలవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ప్రతి గృహసారది జగన్ అన్న సైన్యంలా పని చేసి రానున్న ఎన్నికలకు ఇప్పటినుండే మన అడుగులు పడాలి దానికి జగన్ అన్న మా నమ్మకం నువ్వే కార్యక్రమంతో తొలి అడుగు అని ఈ కార్యక్రమన్నీ దిగ్విజయంగా పూర్తి చేయాలి తెలియజేసారు.. ఈ కార్యక్రమంలో 80 వార్డు కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్, కొణతాల మురళీకృష్ణ, కొణతాల సత్యనారాయణ, పీల శ్యామ్, సిల్వర్శెట్టి బాబి, కర్రీ శ్రీమన్నారాయణ, దాడి ఈశ్వరరావు, డి.వి. నరసింగరావు, కోటిపల్లి జేజి బాబు,పాలిమేర శివ అప్పారావు, పెంటకోట సన్యాసి నాయుడు, పెంటకోట నాయుడు, కర్రీ మోదీ నాయుడు, పాలిమేర నాయుడు,విల్లూరి ప్రసాద్, కోరుబిల్లి ఆరుద్ర, మద్దెల భీమేష్, బుద్ధ జగన్, కాండ్రేగుల రాము, దాడి త్రినాద్, పేట్ల నాగేశ్వరరావు, విల్లూరి శేఖర్, కోటిపల్లి శ్రీను, బుద్ధ శేఖర్, కార్యకర్తలు,వాలంటీర్లు కన్వీర్లు ,గృహసారథులు, తదితరులు పాల్గొన్నారు.పెన్షన్లు, జగనన్న విద్యా దీవెన, పెళ్లి కానుక, జగనన్న అమ్మ ఒడి, రైతు నేస్తం వంటి పథకాలు ప్రజలకు మేలు చేసేవే ఉన్నాయని అన్నారు. పారిశ్రామికంగా కొన్ని వేల పెట్టుబడులు మన రాష్ట్రానికి వచ్చాయని అన్నారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

చెట్లు నరుకుట మరియు తీసుకుని పోవుట కొరకు బహిరంగ వేలం ప్రకటన

నెం. WEL/19/WAT/Auction Notice/VSKP/43 తేదీ: 03.04.2023

జ్ఞానాపురం వైపున విశాఖపట్నం రైల్వే స్టేషన్ రైల్వే యొక్క ఆవరణములలోని వివిధ సైజులతోనున్న విభిన్న జాతుల యొక్క ఈ క్రింది నిలబడియున్న చెట్లను నరకుట మరియు తీసుకుని పోవుటకు **శ్రీ శ్రీనివాస కళ్యాణ మండపం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్** వద్ద **20 ఏప్రిల్ 2023 (గురువారం) 1500 గంటలకు** బహిరంగ వేలం నిర్వహించుటకు ప్రతిపాదించటమైనది.

వేలంనకు లభించు కలప పరిమాణం మరియు వివిధ సైజులతో జీవించి నిలబడియున్న చెట్లు ప్రతిదాని కొరకు రైల్వే వారి రిజర్వు ధర క్రింద షెడ్యూలులో సూచించటమైనది.

**షెడ్యూలు-ఎ: లివ్ మెచ్యూర్డ్ స్టాండింగ్ చెట్లు.**

| వ. నెం. | జాతులు (సంఖ్య) | సుమారు పరిమాణం (మీ.ట లలో) | మె/ట ఒక్కింటికి రిజర్వు ధర రూపాయలు | ఖరీదు (రూపాయలు) |
|---|---|---|---|---|
| 01 | టేకు (01) | 0.3610 | 25,000/- | 9,025/- |
| 02 | చింతచెట్లు (01) | 1.6885 | 2,000/- | 3,377/- |
| 03 | తాటి & కొబ్బరి (19) | 13.3991 | 1,500/- | 20,099/- |
| 04 | మిసిలేనియస్ (95) | 147.8963 | 3,000/- | 4,43,689/- |
| | మొత్తము | 163.3449 | | 4,76,190/- |

న్యాయపరిధి: **అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు/ఎస్టేట్/వాల్తేరు**, లివ్ స్టాండింగ్ చెట్లు ఉన్న ప్రదేశం: **జ్ఞానాపురం వైపున/విశాఖపట్నం రైల్వే స్టేషన్**, బయాన రిజర్వు ధరలో **25%** అనగా: **రూ. 1,19,048/-**, పని పూర్తి చేయు రోజులు: **30 రోజులు.**

అధిక వివరాలకు దయచేసి సంప్రదించండి: **సీనియర్ డివిజనల్ ఇంజనీరు (HQ) వారి కార్యాలయం, ఈస్ట్ కోస్ట్ రైల్వే, వాల్తేరు డివిజన్.**

PR-27/O/23-24 సీనియర్ డివిజనల్ ఇంజనీరు (HQ), వాల్తేరు


# కొత్తగా నిర్మాణము జరుగు తున్న భవనాలు తనిఖీ



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** కొత్త గా నిర్మిత మవుతున్న క్లాస్ రూమ్స్ మరియు రోడ్స్ ను పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్ తనిఖీ చేయడం జరిగింది. పార్వతీ పురం మండలం చినమరికి గ్రామము నుండి ఆర్. కె. బట్టివలస గ్రామమునకు మధ్య జరుగుచున్న బి.టీ రోడ్డు నిర్మాణం ను గురువారం పరిశీలించారు.నాబార్డ్ నిధుల తో నిర్మాణం జరుగుతున్న బాలుర గిరిజన సంక్షేమ ఆశ్రమ స్కూల్స్ అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను తనిఖీ చేయడం జరిగినది. పార్వతీ పురం లో వున్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో కొత్తగా నిర్మిత మవుతున్న భోజన షెడ్ నిర్మాణం పనులను తనిఖీ చేయడం జరిగినది. తనిఖీ చేసిన పనులను వెంటనే పూర్తి చేసే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.శాంతీ శ్వర్ రావు, డి. ఇ. ఏ ఇ తది తరులు ఈ పర్యటన లో తదితరులు పాల్గొన్నారు.

# చర్మకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జగజీవన్ రామ్ 116 జయంతి



**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** ఘనంగా బాబు జగజీవన్ రామ్ 116 జయంతిని మాదిగ చర్మకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు ఆ మహనీయుడు సంఘసంస్కర్త కోసం చేసిన కృషిని గుర్తు చేసుకుని ఆ మహనీయుడు ఎంతోమందికి ఆదర్శనీయుడైన ఆయన యొక్క బాటలో నడిచి సమాజ హితానికి అందరూ కృషి చేయాలని పలువురు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సంగం ప్రెసిడెంట్ ఏ.డేవిడ్,వైస్ ప్రెసిడెంట్ వి.రమేష్ సంఘ నాయకులు సంఘ సభ్యులు తదితర పాల్గొన్నారు.

# కళ్యాణ మండప నిర్మాణానికి మంత్రి అమర్నాథ్ శంకుస్థాపన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కసింకోట మార్కెట్ యార్డు ప్రాంతంలో సుమారు 50 లక్షల రూపాయలతో నిర్మించిన కళ్యాణ మండపానికి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ బుధవారం శంకుస్థాపన చేశారు. అరబిందో ఫార్మా ఫౌండేషన్ సి ఎస్ ఆర్ నిధులతో ఈ కళ్యాణ మండప నిర్మాణాన్ని చేపడుతున్నారు. అరబిందో యాజమాన్యం రెండు కోట్ల రూపాయలతో ఈ ప్రాంతంలో నాలుగు మల్టీ పర్పస్ కళ్యాణ మండపాలను నిర్మించనున్నామని ఆ సంస్థ వైస్ చైర్మన్ కం మేనేజింగ్ డైరెక్టర్ కే.నిత్యానంద రెడ్డి,అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ దేవుడు బాబు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ, కళ్యాణ మండప నిర్మాణానికి ప్రభుత్వపరంగా త్వరితగతన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.మూడు, నాలుగు నెలల్లో కళ్యాణ మండప నిర్మాణం పూర్తి కావాలని కోరారు.

# చలివేంద్రం పాయింట్ ప్రారంభించిన :కంచర్ల



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** East నియోజకవర్గంలో ఆరిలోవ నెహ్రూనగర్ సెక్టర్ -3 లో చలివేంద్రం ప్రారంభించిన ఉపకార్ ట్రస్ట్ అధినేత కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతు east నియోజకవర్గంలో అవసరమైన ప్రతిచోట ఈ చలివేంద్ర పాయింట్ లు ప్రారంభింస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో SC cell ప్రెసిడెంట్ పరిపిల్లి రామారావు, వెర్ని దుర్గ నగర్ ప్రెసిడెంట్ బత్తిన వెంకటేష్, నెహ్రూనగర్ సంఘ సభ్యులు G. రవికుమార్ Morning. బాల ఉపకార్ ట్రస్ట్ సభ్యులు. సుధీర్, నాగ, శివ, భాష, రాజు, నాని పాల్గొన్నారు.

# 24 గంటల వైద్య సేవలు అందుబాటులోకి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం నియోజకవర్గం స్థాయిలో నర్సిపురం గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం ప్రారంభం చేసిన ఎమ్మెల్యే అలజంగి జోగారావు రాష్ట్రంలో పేద ప్రజలకు 24 గంటలు వైద్యం ఉచితంగా అందాలనే ఉద్దేశంతో ఏపీలో ఫ్యామిలీ డాక్టర్ పథకాన్ని ప్రవేశ పెడుతున్నట్లుగా ఎమ్మెల్యే అలజంగి జోగారావు చెప్పారు. దేశచరిత్రలోనే వైద్యసేవల విధానంలో నూతన విధానానికి శ్రీకారం చుట్టారు అని, ఈ కాన్సెప్ట్ దేశ చరిత్రలోనే రోల్ మోడల్‌గా నిలుస్తుందని ఎమ్మెల్యే జోగారావు ఆకాంక్షించారు. ఏపీలో 'ఫ్యామిలీ డాక్టర్' విధానాన్ని రాష్ట్ర సీఎం వైయస్ జగన్ గారు గురువారం పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం లింగంగుంట్ల గ్రామం వేదికగా ఈ పథకాన్ని అధికారికంగా ప్రారంభించగా, పార్వతీపురం నియోజకవర్గం స్థాయిలో నర్సి పురం గ్రామం వద్ద స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఘనంగా ప్రారంభము చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం ప్రసంగాన్ని ఆల కించిన అంతరం కార్యక్రమం ను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లా డుతూ ఏపీలో రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుంచి ఫ్యామిలీ డాక్టర్ సేవలు ప్రారంభం అవుతాయని చెప్పారు. ఇందులో భాగంగా ప్రతి గ్రామంలో వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్ లు ఉంటాయని, ఇందులో 105 రకాల మందులు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఈ వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్‌లను పీహెచ్‌సీలతో అనుసంధానించ బడతాయి అని చెప్పారు. వీటిలో సాధారణ వైద్య సేవలతో పాటు తల్లులు, బాలింతలకు వైద్య సేవలు అందుతాయని వివరించారు. మండలానికి రెండు పీహెచ్‌సీలు, ప్రతి పీహెచ్‌సీలో ఇద్దరు డాక్టర్లు అందుబాటులో ఉంటారని అయితే మన మండలానికి 3 పీహెచ్‌సీలు అందుబాటులో ఉండటం మన అదృష్టమని తెలిపారు, ఇక్కడ ఎప్పుడు ఫోన్ చేసినా డాక్టర్ అందుబాటులో ఉంటారని చెప్పారు. ఈ ఫ్యామిలీ డాక్టర్ పరిధిలో నయం కాని రోగాలను వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్ ద్వారా ఆరోగ్యశ్రీకి రిఫర్ చేస్తారని చెప్పారు. డాక్టర్ కోసం ప్రజలు ఎక్కడికి వెళ్లాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే అన్నారు. ఆస్పత్రులు, డాక్టర్ల చుట్టూ ఆరోగ్యం దెబ్బతిన్నవారు తిరగాల్సిన అవసరం ఉండదని చెప్పారు. ప్రతి పేదవాడు వైద్యం కోసం ఇబ్బంది పడకూడదనే ఈ ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ గా, సీఎం వైయస్ జగన్ గారు తీసుకొచ్చారని చెప్పారు. ఫ్యామిలీ డాక్టర్ పథకం వల్ల వ్యాధులు ముదరక ముందే గుర్తించ వచ్చని, విలేజ్ క్లినిక్‌లో సీహెచ్‌వో, ఏఎన్ఎం, ఆశావర్కర్లు ఉంటారని చెపుతూ వారి బాధ్యతలను కూడా చెప్పడంతో పాటు ప్రజలు కూడా వారికి అందిస్తున్న వైద్య సేవ లపై పూర్తి అవగాహన కలిగి వుండాలి అని, ఎక్కడైనా వైద్య సిబ్బంది వారి విధులపట్టల నిర్లక్ష్యంగా ఉన్నట్లు అయితే ప్రజలు నిలదేసెలా ఉండాలని ఎమ్మెల్యే ప్రజలకు అవగాహన కల్పించారు. "ప్రతి 2 వేల జనాభాకు ఓ క్లినిక్ ఉంటుంది అని, మండలానికి రెండు పీహెచ్‌సీలు ఉంటాయి. ప్రతి పీహెచ్‌సీలో ఇద్దరు డాక్టర్లు ఉంటారు. ఒకరు పీహెచ్‌సీలో ఉంటే, మరొకరు అంబులెన్స్‌లో తిరుగుతుంటారు అని తెలిపారు. వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్‌లను పీహెచ్‌సీలతో అనుసంధానిస్తాం అని, వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లో 14 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తారు అన్నారు. 105 రకాల మందులు అందుబాటులో ఉంటాయి. సాధారణ వైద్య సేవలతో పాటు తల్లులు, బాలింతలకు వైద్య సేవలు ఉంటాయి అని తెలిపారు. మంచానికే పరిమితమైన రోగులకు ఇంటి వద్దే వైద్యం అందిస్తాం. మందులు ఉచితంగా అందించే గొప్ప కాన్సెప్ట్ ఈ ఫ్యామిలీ డాక్టర్ " అని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది అందరూ తమ విధులు పట్ల బాధ్యతగా ఉండాలి అని, ప్రతీ పెదవానికి ఉచితంగా ప్రభుత్వ సేవలు అందేలా చూడవలసిన బాధ్యత మీ అందరిపై కలదు అని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా 104 వాహనాలను ప్రారంభించి అందులో సమకుర్చిన ఆధునిక వైద్య పరికరాలను, మందులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మండల జెడ్పీటీసీ సభ్యులు బలగ రెవతమ్మ, ఎంపీపీ మజ్జి శోభారాణి, వైస్ ఎంపీపీ సిద్ధ జగన్నాధ రావు పూడి శంకరరావు మండల పార్టీ అధ్యక్షులు బి రమేష్, వైద్యులు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామస్థాయిలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఫ్యామిలీ ఫిజీషియన్



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** గ్రామస్థాయిలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి ఫ్యామిలీ ఫిజీషియన్(కుటుంబ డాక్టర్) విధానాన్ని ప్రారంభించడం జరిగిందని, ఈ విధానం ద్వారా ఇంటి వద్దే వైద్య సేవలు అందుకోవచ్చని జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా తెలిపారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టరు డా. కృతికా శు క్లా.. కాకినాడ గ్రామీణ నియోజకవర్గం శాసనసభ్యులు కురసాల కన్నబాబుతో కలిసి కాకినాడ గ్రామీణ మండలం, వాకలపూడి సచివాలయం-3 పరిధిలో ఫ్యామిలీ ఫిజీషియన్ విధానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టరు కృతికా శు క్లా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న ఫ్యామిలీ ఫిజీషియన్ విధానం ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు(పీహెచ్సీ) విలేజ్ క్లినిక్లను అనుసంధానం చేసి గ్రామస్థాయిలో ప్రతి కుటుంబం ఆరోగ్య పరిస్థితిలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నాణ్యమైన వైద్య సదుపాయాలు అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇదివరకు పీహెచ్సీల్లో ఒక వైద్యాధికారి మాత్రమే అందుబాటులో ఉండేవారని, ఈ ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా జిల్లాలో ఉన్న 40 పీహెచ్సీల్లో రెండో వైద్యాధికారిగా 87 మంది డాక్టర్లను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని కలెక్టరు తెలిపారు. ఫ్యామిలీ ఫిజీషియన్ విధానం ద్వారా రెండో వైద్యాధికారి తమ షెడ్యూల్ ప్రకారం ప్రతిరోజు ఒక గ్రామంలో 104 వాహనంతో సచివాలయం దగ్గరలో ఉన్న విలేజ్ క్లినిక్ వద్ద మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇలా ప్రతి 15 రోజులకు ఒకసారి ఈ వైద్య క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని కలెక్టరు తెలిపారు. ఈ వైద్య క్యాంపు అనంతరం గ్రామంలో ఉన్న పాఠశాల, అంగన్వాడి కేంద్రాలను తప్పనిసరిగా వైద్యాధికారి సందర్శించాలన్నారు. 104 వాహనంలో 75 రకాల మందులు అందుబాటులో ఉంటాయన్నారు. అదేవిధంగా 14 రకాల వ్యాధులకు సంబంధించి పరీక్షలు నిర్వహించడంతో పాటు వివిధ వైద్య పరీక్షల నిర్వహణకు అవసరమైన 30 రకాల యంత్ర పరికరాలు అందుబాటులో ఉంటాయని ఆమె తెలిపారు. ఫ్యామిలీ ఫిజీషియన్ విధానంలో భాగంగా జిల్లాలో గత అక్టోబర్ నెలలో పైలెట్ ప్రాజెక్టు కింద సుమారుగా 1.35 లక్షల మందికి వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు. ఈ నూతన విధానంకి సంబంధించి ఇప్పటికే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి శిక్షణ పూర్తి చేయడం జరిగిందన్నారు. గ్రామంలో ఉన్న ప్రతి కుటుంబం, వ్యక్తి యొక్క ఆరోగ్య పరిస్థితికి సంబంధించిన పూర్తి వివరాలు వైద్య అధికారి వద్ద ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ ఫ్యామిలీ ఫిజీషియన్ విధానాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టరు కృతికా శుక్లా సూచించారు.

శాసనసభ్యులు కురసాల కన్నబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూ లేనివిధంగా ప్రతి కుటుంబానికి వైద్యుడిని అందుబాటులో ఉంచడంతోపాటు ఇంటి వద్దే వైద్య సేవలు అందించే లక్ష్యంతో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేడు రాష్ట్రవ్యాప్తంగా ఫ్యామిలీ ఫిజీషియన్ విధానానికి శ్రీకారం చుడడం జరిగిందన్నారు. జగన్ మోహన్ రెడ్డి పరిపాలన ప్రారంభించిన నాటి నుంచి వైద్య విద్య రంగాలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చి, అనేకమైన సంస్కరణలు తీసుకువచ్చారని ఆయన తెలిపారు. గ్రామస్థాయిలో వైద్యశాలను బలోపేతం చేసేందుకు పెద్ద ఎత్తున వైఎస్సార్ విలేజ్ క్లినిక్లు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఈ నూతన విధానంపై ప్రజలకు ప్రత్యేకంగా అవగాహన కల్పించేందుకు వైద్య అధికారులు ప్రత్యేక కృషి చేయాలని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం నూతన 104 వాహనాన్ని కలెక్టరు, ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఆర్. రమేష్, డీఎల్డీవో పీ.నారాయణ మూర్తి, వైద్య సిబ్బంది, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తగ్గిన మందుల ధరలను అమలు చేయాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అత్యవసర మందుల జాబితాలోని 651 మందుల ధరలను తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను తక్షణం అమలు చేయాలని ప్రభుత్వానికి కన్స్యూమర్ ఆర్గనైజేషన్స్ ఫెడరేషన్ (సీఏఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ విజ్ఞప్తి చేశారు. ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చిన ఈ ఆదేశాలు రాష్ట్రంలో అమలు కావడం లేదని ఆయన ఆరోపించారు. ఈ మేరకు ప్రభుత్వానికి పంపిన వినతిపత్రాన్ని గురువారం ఆయన ప్రసార మాధ్యమాలకు విడుదల చేశారు. జాతీయ ఔషధ ధరల నియంత్రణ సంస్థ (ఎన్‌పీపీఏ) 651 మందుల ధరలపై సీలింగ్ విధించిదని, దీనివల్ల 6.73 శాతం ధరలు తగ్గుతాయని దేశవ్యాప్తంగా రూ. 3,500 కోట్లు ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. అయితే ధరలు తగ్గినా ప్రస్తుతం పాత ధరలకు దుకాణదారులు విక్రయిస్తూ వినియోగదారులను దోపిడీ చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఔషధ నియంత్రణ పరిపాలన విభాగం నిఘా ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ తగ్గించిన మందుల ధరల జాబితాలో రక్తపోటు, మధుమేహం, జీర్ణాశయ సమస్యలు, కొలెస్ట్రాల్, గుండెపోటు, పక్షవాతం, నొప్పి నివారణల మొదలగు అత్యవసర ఔషధాలున్నాయన్నారు. 'ఇంటిగ్రేటెడ్ ఫార్మాస్యూటికల్ డేటాబేస్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఐపీడీఎంఎస్)' ద్వారా మందుల ధరల జాబితాను ఔషధ తయారీదారులు ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి రిటైలర్, డీలర్ ఔషధ ధరలు, అనుబంధ ధరల పట్టికలను వ్యాపార ప్రాంగణాల్లో బహిరంగంగా వినియోగదారులకు కనిపించేలా ప్రదర్శించాలని కాండ్రేగుల వెంకటరమణ ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ మేరకు వినతిపత్రాలను రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, ఔషధ నియంత్రణ పరిపాలన విభాగాలకు పంపామన్నారు.

**నకిలీ మందుల దందా నియంత్రించాలి**

ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో నాణ్యత లేని నకిలీ మందుల విక్రయాల దందా సాగుతుందని కాండ్రేగుల వెంకటరమణ ఆరోపించారు. హైదరాబాద్ నుంచి ఏలూరు, గుంటూరు, విశాఖపట్నం, విజయవాడ, నరసరావుపేటల్లోని మెడికల్ డిస్ట్రిబ్యూటర్ల ద్వారా నాణ్యత లేని నకిలీ మందులు సరఫరా జరుగుతున్న ప్రచారం ఉందన్నారు. గతంలో వయాగ్రా, గర్భవిచ్ఛిత్తి, అల్ప్రాజోలం మొదలగు మందులు కర్ణాటక నుంచి మందులు దిగుమతి చేసుకుని విక్రయాలు జరిగాయన్నారు. నిత్యం వినియోగించే రక్తపోటు, జ్వరం, జలుబు, నొప్పులు మొదలగు ప్రముఖ కంపెనీల మందులకు నకిలీ మందులు మార్కెట్‌లో చలామణీ అవుతున్నాయన్నారు. ల్యాబులో పరీక్షిస్తే తప్ప నకిలీవని గుర్తించలేమన్నారు. ప్యాకింగ్, ఫాంట్ రంగు ఇలా ... అన్నీ అసలు మాదిరిగానే కనిపిస్తాయన్నారు. ఈ మందులను తయారు చేసే కంపెనీలు 40 శాతం తగ్గింపు ఇచ్చి డిస్ట్రిబ్యూటర్లకు సరఫరా చేస్తున్నారన్నారు. రక్తపోటుకు వినియోగించు ఓ కంపెనీ మాత్రల స్ట్రిప్ ధర రూ.130 కాగా నకిలీవి రూ.78కు వస్తుందని, ప్రజలకు రూ.130కు అమ్ముతున్నారన్నారు. ఈ విషయమై రాష్ట్ర ఔషధ నియంత్రణ శాఖ గోప్యత పాటించకుండా విస్తృతంగా తనిఖీలు నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కన్స్యూమర్ ఆర్గనైజేషన్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ డిమాండ్ చేశారు.

# ప్రజలకు మరింత చేరువగా ప్రభుత్వం : అమర్నాథ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మన రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నారని, వీటితో పాటు ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత చేరువ చేసేందుకు మా నమ్మకం నువ్వే జగన్, జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాలను శుక్రవారం నుంచి ప్రారంభిస్తున్నారని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలియజేశారు. అనకాపల్లి పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేరుగా తెలుసుకునేందుకు ఈ కార్యక్రమాలను అమలులోకి తీసుకు వస్తున్నారని చెప్పారు. వీటిని ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత సచివాలయ కన్వీనర్లు, గృహసారథులపై ఉందని అన్నారు. ఏ రాజకీయ పార్టీకి లేనివిధంగా సచివాలయాలు, వాటికి అనుబంధంగా కన్వీనర్లను, గృహసారథులను నియమించి అతి పెద్ద వ్యవస్థను జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేశారని అమర్నాథ్ చెప్పారు. వీరంతా రాష్ట్రంలోని కోటి 60 లక్షల గృహాలకు వెళ్లి వారి కష్ట సుఖాలను తెలుసుకుంటారు. జగన్మోహన్ రెడ్డి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గురించి వారికి వివరిస్తారు. గత ప్రభుత్వ పాలన, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పాలన మధ్య వ్యత్యాసాన్ని వారు ప్రజలకు వివరిస్తారని ఆయన తెలియజేశారు. కన్వీనర్లు, గృహసారథులు ప్రతి ఇంట్లో ఐదు నుంచి పది నిమిషాల పాటు ఉండి వారి నుంచి ఫీడ్ బ్యాక్ కూడా తీసుకుంటారని అమర్నాథ్ చెప్పారు. ఈ ప్రతిష్టమైన వ్యవస్థతోనే 2024 ఎన్నికలకు వెళతామని, జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం గా చేసుకుంటామని ఆయన చెప్పారు. వైఎస్ఆర్సిపి రూపొందించిన ప్రజా మద్దతు పుస్తకాన్ని ఇంటింటికి తీసుకువెళ్లి ఐదు ప్రశ్నలు అడిగి వాటికి సమాధానాలు తెలుసుకుంటారని అమర్నాథ్ వివరించారు. అలాగే జనం నుంచి వచ్చిన మా నమ్మకం నువ్వేనన్న అన్న నినాదాన్ని పార్టీ స్వీకరించిందని, అదే నినాదంతో ఒక స్టిక్కర్ ని కూడా తయారు చేసిందని, వీటిని ప్రతి ఇంటికి గృహ యజమానుల అనుమతితో అతికిస్తారని చెప్పారు.

ఇదిలా ఉండగా ఎన్నికల కోడ్ వలన నిలిచిపోయిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఏడో తేదీ నుంచి తిరిగి ప్రారంభమవుతుందని, వచ్చే ఆగస్టులోగా తమ తమ పరిధిలో ఉన్న సచివాలయాల పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని మంత్రి అమర్నాథ్ చెప్పారు.

దాడి వీరభద్రరావు కుటుంబంలో నేను కూడా సభ్యుడినే .. అది మా సొంత కాలేజీ.. దేశ నాయకులకు నివాళు లర్పిస్తున్నప్పుడు నినాదాలు చేయడం సబబా? అంటూ బుధవారం నాటి ఘటనపై మంత్రి స్పందించారు. స్థానిక చోడవరం బస్ స్టాప్ వద్ద బుధవారం బాబు జగజీవన్ రామ్ విగ్రహం వద్ద మంత్రి అమర్నాథ్ నివాళులర్పిస్తున్న సమయంలో పక్కనే ఉన్న కాలేజీ విద్యార్థులు జనసేనకు అనుకూలంగా నినాదాలు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటన రాజకీయ దుమారం రేగుతున్న నేపథ్యంలో మంత్రి అమర్నాథ్ దీనిపై వివరణ ఇచ్చారు.

తాను పార్టీ మీటింగ్ ఏర్పాటు చేసినప్పుడు ఇటువంటి నినాదాలు ఎవరు చేసినా తాను పెద్దగా పట్టించుకునే వాడిని కాదని, కానీ దేశ నాయకులకు నివాళులర్పించినప్పుడు ఇటువంటి నినాదాలు ఇవ్వడాన్ని ఎవరైనా సమర్థిస్తారా ? అని అమర్నాథ్ ప్రశ్నించారు. కాలేజీలోకి పోలీసులు వెళ్లి విషయం తెలుసుకున్నారే తప్ప విద్యార్థులపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆయన చెప్పారు. వెంటనే తాను సిఐని పిలిపించి విద్యార్థులపై ఎటువంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించానని కూడా అమర్నాథ్ వివరించారు. విద్యార్థులు భవిష్యత్తు గురించి ఆలోచించే వాడిది కాబట్టే ఈ నిర్ణయం తీసుకున్నానని ఆయన చెప్పారు. అయినప్పటికీ కొంతమంది రాజకీయాలు చేస్తున్నారని, దేశ నాయకుల మీద గౌరవం ఉన్నవారు ఎవరైనా ఈ ఘటనను సమర్థిస్తారా? జనసేన పార్టీ అధ్యక్షుడు ఈ ఘటనను సమర్థిస్తాడా? మద్దతు ఇస్తారా ? అన్నది ఆయన విజ్ఞతకే వదిలిపెడుతున్నానని అమర్నాథ్ చెప్పారు.

అనంతరం మా నమ్మకం నువ్వే జగను జగనన్నే మా భవిష్యత్తు పోస్టరును మంత్రి అమర్నాథ్ ఆవిష్కరించారు.

# మేడివాడ హైస్కూల్లో ఘనంగా ఆటిజం అవగాహన దినోత్సవం





**చోడవరం, (విశాఖ సమాచారమ్):** ఈరోజు మేడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ప్రత్యేక ఉపాధ్యాయుడు మహాలక్ష్మి నాయుడు ఆధ్వర్యంలో ఆటిజం అవగాహన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు నాగమణి మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులకు ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలను మరియు సేవలను ఉచితంగా అందిస్తుందని అన్నారు. ఆటిజం అవగాహన దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు డ్రాయింగ్ పోటీలు క్యారమ్స్ పోటీలు నిర్వహించి, పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు నాగమణి, మరియు ఉపాధ్యాయులు రమణాజీ, జయప్రభ, మాధవి, విశ్వనాథం గారి చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులు మహాలక్ష్మి నాయుడు జగన్నాథ నాయుడు, ఉపాధ్యాయులు అన్నపూర్ణ, విజయ, పద్మావతి శ్రీనివాస్, బ్రహ్మాజీ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ పైలా



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని పరవాడ మండలం వెన్నలపాలెం సచివాలయంలో గురువారం ఎంపీపీ, పీహెచ్సీ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ పైల వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాసరావు , జడ్పీటీసీ పైల సన్యాసిరాజు లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వైద్యం కోసం డాక్టర్ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా మీ ఊరిలోనే మీ వద్దకే ఉచిత వైద్యం అందించేలా, దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం ను ఏర్పాటు చేశారన్నారు. మంచానికి పరిమితమైన రోగులకు సైతం వారి గ్రామంలోనే వారి గడప వద్దనే అవసరమైన వైద్యం అందజేయలన్న తపనతో సీఎం ఫ్యామిలీ డాక్టర్ విధానానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్రతి పి.హెచ్.సి లో ఇద్దరు డాక్టర్లు, ఒక డాక్టర్104 వాహనంతో అనుసంధానం చేసి పి.హెచ్.సి లో ఉంటే మరొక డాక్టర్ ప్రతిరోజు వారికి కేటాయించిన గ్రామాలలో వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్, పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి వైద్యసేవలు అందిస్తారన్నారు. ఒక్కొక్క గ్రామాన్ని నెలకు రెండు సార్లు వైద్యులు సందర్శించి వైద్య సేవలు అందిస్తారన్నారు. ఈ కార్యక్రమం కోసం జగనన్న ప్రభుత్వం రాష్ట్రంలో ప్రత్యేకంగా 936 (104 సేవలను) నాడు - నేడులో భాగంగా ఏర్పాటు చేశారన్నారు. వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ లో 14 రకాల టెస్టులు, 67 రకాల మందులు అందుబాటులో ఉంచి ఎవరికైనా మరింత మెరుగైన వైద్యం కోసం ఆరోగ్యశ్రీ ఆసుపత్రులను రిఫర్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెన్నలపాలెం సర్పంచ్ వెన్నెల అప్పారావు, ఎంపీటీసీ వెన్నెల అరుణ కుమారి, పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు ,పరవాడ ఉప సర్పంచ్ బండారు రామారావు, వెన్నలపాలెం ఉప సర్పంచ్ వెన్నెల సన్యాసిరావు, మాజీ ఆర్ఇసిఎస్ చల్ల కనకరవు, డాక్టర్ రంజిత్, ఈఓర్డ్ పద్మజ , వై.సి.పి నాయకులు పైల సత్యనారాయణ(బొబ్బిలి), వెన్నెల సింహాద్రి, పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి, సిహెచ్ అప్పన్న, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, వైద్య సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకే 70శాతం పథకాలు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఉన్నత స్థానంలో ఉండాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి ఆకాంక్ష అని కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.అందువల్లే మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం ఎన్నో పాలనా సంస్కరణలు అమలు చేయడంతో పాటు 70 శాతం పథకాలను మహిళల పేరుతోనే ఇస్తున్నారన్నారు. శారదాదేవి ఆలయం సమీపంలో గురువారం జరిగిన వైఎస్సార్ ఆసరా సంబరాలను ఘనంగా నిర్వహించారు. సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి,కౌడా చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి , కమిషనర్ కే. రమేష్,అదనపు కమిషనర్ సిహెచ్ .నాగ నరసింహారావు, వైఎస్సార్సీపీ నగర అధ్యక్షురాలు మాజీ మేయర్ సుంకర శివప్రసన్న, ఎమ్మెల్సీ అభ్యర్థి కర్రి పద్మశ్రీ, తదితర ప్రముఖులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మహిళల గౌరవాన్ని పదింతలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిదేనన్నారు. ప్రజల కష్టాలను కళ్ళతో చూసి, మనసుతో ఆలోచించే ముఖ్యమంత్రి ఈ రాష్ట్రాన్ని పరిపాలించడం ప్రజల అదృష్టమన్నారు. అటువంటి సీఎంను ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి కోరారు.

కుడా చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి కుమార్ మాట్లాడుతూ పసుపు కుంకుమ పేరుతో చంద్రబాబు మహిళలను దగా చేస్తే, వైఎస్సార్ ఆసరా ద్వారా సీఎం జగన్ భరోసాగా నిలిచారన్నారు.

కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ కే.రమేష్ మాట్లాడుతూ వైఎస్సార్ ఆసరా ద్వారా మూడో విడత కాకినాడ సిటీ నియోజకవర్గ పరిధిలో సుమారు రూ.26 కోట్లు మేరకు స్వయం సహాయక సంఘాల సభ్యులకు లబ్ధి చేకూరిందన్నారు.

ఈ సందర్భంగా వైఎస్సార్ ఆసరా నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తూ స్వయం సహాయక సంఘాల సమక్షంలో ప్రజాప్రతినిధులు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.అనంతరం లబ్ధిదారులకు మెగా చెక్కును విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ కాకినాడ సిటీ నియోజకవర్గ పరిశీలకులు పీకే రావు,స్మార్ట్ సిటీ మాజీ చైర్మన్ అల్లి రాజబాబు,కాకినాడ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు వర్ధినీడి సుజాత, మాజీ డిప్యూటీ మేయర్లు పసుపులేటి వెంకటలక్ష్మి,మీసాల ఉదయ్ కుమార్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి రావూరి వెంకటేశ్వరరావు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్రి అనంతలక్ష్మి టి పి ఆర్ ఓ మానే కృష్ణమోహన్,మెప్మా సీఎంఎం వెంకట్రాజు,పలువురు మాజీ కార్పొరేటర్లు,నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.




VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Visakhapatnam : Cell : 9346314199, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921,
Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488